ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక  సామాన్యుడి అస్త్రం
Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com    RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

FRIDAY 19TH DECMBER 2025   EDITOR : SHAIK YACOOB PASHA   PAGES : 12   VOLUME : 08   ISSUE : 259   COST : 3\-  KHAMMAM, TELANGANA

శుక్రవారం 19 డిసెంబర్ 2025   ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా   పేజీలు : 12   సంపుటి : 08   సంచిక : 259   వెల : రూ.3/-   ఖమ్మం,   తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## చంద్రబాబుకు మరో అరుదైన గౌరవం

- బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు
- పురస్కారాన్ని ప్రకటించిన ఎకనమిక్ టైమ్స్
- అభినందించిన డిప్యూటీ సిఎం పవన్ తదితరులు

అమరావతి,డిసెంబర్18ఏపీ సీఎం చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు లభించింది. ప్రముఖ ఆంగ్ల మీడియా సంస్థ 'ఎకనమిక్ టైమ్స్' ఈ పురస్కారాన్ని ప్రకటించింది. ఈ మేరకు మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్'లో వెల్లడించారు. 'చంద్రబాబుకు ఈ అవార్డు రావడం రాష్ట్రానికి గర్వకారణం. రాష్ట్రంతో పాటు మా కుటుం బానికి ఇది ఎంతో ప్రతిష్ఠాత్మకం. సంస్కరణలను చంద్రబాబు ధైర్యంగా ముందుకు తీసుకెళ్లారని జ్యూరీ ప్రశంసించింది. పాలనలో సంస్కరణలు, వేగం, విశ్వాసంపై చూపిన నిబద్ధతకి ఈ అవార్డు నిదర్శనం. రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు నాయకత్వం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది.



## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో వీబీ జీ రామ్ జీ'

### బిల్లుకు లోక్‌సభ ఆమోదం

- లోక్‌సభలో ప్రతులు చించి నిరసన తెలిపిన విపక్షం
- వెల్‌లోకి దూసుకెళ్లి పప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన
- మహాత్ముడి పేరు మార్పు దుర్మార్గమని విమర్శలు
- గాంధీ ఆశయాలను ముందుకు తీసుకు వెళుతున్నమన్న శివరాజ్‌సింగ్

న్యూఢిల్లీ,డిసెంబర్18అక్షరం న్యూస్)
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'వీబీ జీ రామ్ జీ' పేరుతో తీసుకువచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నిరసనల మధ్య ఈ బిల్లును ఆమోదించారు. అయితే, బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన వ్యక్తం చేశారు. విపక్ష సభ్యుల నిరసనలపై స్పందించిన స్పీకర్.. ఓం బిర్లా బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని చెప్పారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' ఎంజీనరేగాను రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు

➤ మిగతా 2వ పేజిలో..

# ఎంపీటీసీ, జేడ్పీటీసీ, మున్సిపల్

# ఎన్నికలపై త్వరలో నిర్ణయం

- అందరితో చర్చించి ఓ నిర్ణయానికి వస్తాం
- ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు కృతజ్ఞతలు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ వెల్లడి



హైదరాబాద్,డిసెంబర్18 అక్షరం న్యూస్)
రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణం లో, ప్రజాస్వామిక బద్ధంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించినందుకు ఎన్నికల యంత్రాంగానికి, అధికారులకు ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను సాధించడంపై శాసనసభ సమావేశాల్లో చర్చించి అన్ని పార్టీల అభిప్రాయం మేరకు ఎంపీటీసీ, జేడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై నిర్ణయానికి వస్తామని చెప్పారు. రాష్ట్రంలో 12,728 పంచాయతీలకు గాను 12,702 గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు జరగ్గా, ప్రజాస్వామిక బద్ధంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం, ప్రజలు స్వేచ్ఛగా తీర్పును ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ ఎన్నికల నిర్వహణలో అధికారులు స్వేచ్ఛగా పనిచేశారని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించినందుకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, దామోదర రాజనర్సింహారు, ధనసరి అనసూయ సీతక్కలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు.
ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పరిపాలన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలతో ప్రజల ముందుకు వెళ్లగా, తమకు 7,527 గ్రామ పంచాయతీల్లో (66 శాతం) ప్రజలు అందించిన ఆశీర్వాదం.. ప్రభుత్వంపై మరింత బాధ్యత పెంచిందని చెప్పారు. ప్రజల ఆశీర్వాదంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండిండినీ సమపాళ్లలో ముందుకు తీసుకెళుతున్నామని

➤ మిగతా 2వ పేజిలో..

## హెచ్-1బీ ఇంటర్వ్యూలు అక్టోబరుకు వాయిదా!

**సోషల్ మీడియా ఖాతాల వెట్టింగ్‌తో మరింత జాప్యం**


న్యూఢిల్లీ, డిసెంబరు 18: హెచ్-1బీ వీసా కోసం ఎదురుచూస్తున్న వంద లాది మంది భారతీయ దరఖాస్తుదారులు తీవ్ర అనిశ్చితిని ఎదుర్కొంటున్నారు. వీరి వీసా ఇంటర్వ్యూల

➤ మిగతా 2వ పేజిలో..




## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

**ముగ్గురు మావోయిస్టుల మృతి**



చర్ల, డిసెంబరు 18అక్షరం న్యూస్)
ఛత్తీసగఢ్‌లోని సుక్మా జిల్లా కిష్టారం అడవుల్లో మావోయిస్టులు, డీఆర్‌జీ బలగాల మధ్య గురువారం జరిగిన కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ఒక మహిళ ఉంది. కిష్టారం అడవుల్లో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో డీఆర్‌జీ బలగాలు కూంబింగ్ చేపట్టగా ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. చనిపోయినవారు మావోయిస్టు పార్టీ కిష్టారం ఏరియా కమిటీ సభ్యులైన మడివి జోగా, సోది బండి, నుప్పో బజ్జీ (మహిళ)గా పోలీసులు గుర్తించారు. ఘటనా స్థలం నుంచి మూడు తుపాకులు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకుని, మృతదేహాలను జిల్లా కేంద్రానికి తరలించారు.

## జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కండి

- భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరాలి
- సర్పంచ్ ఎన్నికలఫలితాలతో వెయ్యి ఏనుగుల బలం
- ఇదే స్ఫూర్తితో ముందుకు సాగితే మనదే విజయం
- యాదాద్రి జిల్లాలో గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కెటిఆర్



యాదాద్రి భువనగరి,డిసెంబర్18 అక్షరం న్యూస్)
జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం ప్రారంభమైందని, భవిష్యత్తులో సాధించబోయే అఖండ విజయాలకు యాదాద్రి భువనగిరి జిల్లా గడ్డ పునాది వేసిందని కేటీఆర్ స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపారు. తులం బంగారం ఇస్తామని, పింఛన్లు పెంచుతామని లంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు రైతుబంధు రాక రైతులు అల్లాడుతున్నారని పేర్కొన్నారు. తినే ప్లేటులో మన్ను పోసుకున్నామని, పాలిచ్చే బర్రెను వదిలి తన్నే దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని వ్యాఖ్యానించారు. వచ్చే జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని, భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. పెద్దలు చెప్పినట్లు ఎక్కడైతే అధికారం పోగొట్టుకున్నామో,

➤ మిగతా 2వ పేజిలో..

## ప్రజల జీవితాలు మార్చటమే విజయం

- యువ ఐఏఎస్, సీసీఎస్ అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- పరిపాలన అంటే.. ప్రజలతో మమేకమవడమే : శ్రీధర్‌బాబు



హైదరాబాద్, డిసెంబరు 18 అక్షరం న్యూస్)
ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావటమే ప్రభుత్వ అధికారులకు నిజమైన విజయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రజలకు నిజాయితీగా సేవ చేయాలని, ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవాలని శిక్షణ పూర్తి చేసుకున్న యువ ఐఏఎస్, సీసీఎస్ అధికారులకు ఉద్బోధించారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీహెచ్ఆర్‌డీ)లో ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస(ఐఏఎస్), సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (సీసీఎస్) అధికారులు 10 వారాల శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం నిర్వహించిన కార్యక్రమంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. కఠిన శిక్షణ పూర్తిచేసుకొని వెళు తున్న అధికారులు.. వివేకం, విచక్షణ, ప్రజల పట్ల విశ్వాసంతో

➤ మిగతా 2వ పేజిలో..

## నేడు నగరానికి కేంద్ర ఎన్నికల కమిషనర్ రాక

హైదరాబాద్,డిసెంబర్18
భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ శుక్రవారం హైదరా బాద్‌కు చేరుకోనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయం లో హైదరాబాద్ విమానాశ్రయానికి వస్తారు. ఆ తర్వాత.. సాయంత్రం ప్రసిద్ధ ఆధ్యా త్మిక కేంద్రమైన శ్రీశైలానికి బయలుదేరి వెళతారు. శనివారం ఉదయం శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో



➤ మిగతా 2వ పేజిలో..

# ప్రధాని మోడీకి మరో గౌరవం

• ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారం ప్రదానం

న్యూఢిల్లీ,డిసెంబర్18

భారత ప్రధాని నరేంద్ర మోదీకి అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవం దక్కింది. బుధవారం ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న ప్రధాని మోదీ.. మరుసటి రోజే మరో అరుదైన ఘనతను దక్కించుకున్నారు. ఒమన్ దేశం కూడా తన అత్యున్నత పౌర పురస్కారంతో ప్రధాని మోదీని గౌరవించడం విశేషం. ప్రధాని మోదీ తన మూడు దేశాల పర్యటనలో భాగంగా చివరిగా ఒమన్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య పలు ఒప్పందాలు ఖరారయ్యాయి. భారత్, ఒమన్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో చేసిన కృషికి గుర్తింపుగా ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్.. మోదీకి 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారాన్ని ప్రదానం చేశారు. 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' అనేది ఒమన్, విదేశీయులకు ఇచ్చే అత్యంత విశిష్టమైన పౌర పురస్కారం.భారత్ - ఒమన్ దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మోదీ ఒమన్‌లో పర్యటిస్తున్నారు. కాగా, ప్రధాని మోదీ ఇప్పటివరకు వివిధ దేశాల నుంచి 29 అత్యున్నత పౌర పురస్కారాలను అందుకున్నారు. ఇటీవల కువైట్ ప్రభుత్వం కూడా 'ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్-కబీర్'తో ఆయనను గౌరవించింది. బుధవారం ఇథియోపియా తన అత్యున్నత పురస్కారమైన 'నిషాన్ ఆఫ్ ఇథియోపియా'తో ప్రధాని మోదీని సత్కరించింది.

# జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కండి

➢ మొదటి పేజి తరువాయి

అక్కడే వెతుక్కోవాలని, ఈరోజు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఆ ఉత్సాహాన్ని ఇస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. రెండేళ్ల కిందట అసెంబ్లీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్ల తేడాతో నిరాశ ఎదురైనా, నేడు భువనగిరిలో 56 మంది, ఆలేరులో 74 మంది, మునుగోడులో 15 మంది, తుంగతుర్తిలో 9 మంది, నకిరేకల్‌లో 7 మంది.. ఇలా జిల్లావ్యాప్తంగా మొత్తం 161 మంది సర్పంచులను గెలిపించుకోవడం సామాన్య విషయం కాదని ఆయన కొనియాడారు. ఈ విజయం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని, లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయం అత్యంత గలీజుగా మారిందని కేటీఆర్ మండిపడ్డారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్‌ఎస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. నూతన్‌కల్ మండలంలో మల్లయ్య యాదవ్‌ను కిరాతకంగా చంపడం, నల్గొండలో అభ్యర్థిపై దాడి చేసి అమానవీయంగా మూత్రం తాగించి అవమానించడం వంటి ఘటనలు కాంగ్రెస్ నాయకుల వికృత మనస్తత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ఎప్పుడూ ఇలాంటి చిల్లర రాజకీయాలకు తావివ్వలేదని గుర్తు చేశారు. అధికారులు కూడా అధికార పక్షానికి కొమ్ముకాస్తూ, గెలిచిన బీఆర్‌ఎస్ అభ్యర్థులను దొంగతనంగా ఓడించే ప్రయత్నం చేస్తున్నారని, 150కిపైగా గ్రామాల్లో జరుగుతున్న ఈ అన్యాయంపై కోర్టుల ద్వారా న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లామని సిగ్గు లేకుండా మైకుల్లో చెబుతున్న కడియం శ్రీహరి వంటి నాయకులు, అసెంబ్లీలో ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని హీనస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. 70 ఏళ్ల వయసులో సంపాదించుకున్న గౌరవాన్ని రేవంత్ రెడ్డి సంకలో చేరి నాశనం చేసుకున్నారని, గబ్బిలాలు సూరు పట్టుకుని వేలాడినట్లు వీరి పరిస్థితి తయారైందని ఘాటుగా విమర్శించారు. స్పీకర్ కూడా ముఖ్యమంత్రి చెప్పినట్లు ఆడుతూ, ఫిరాయింపులు

కనపడనట్లు నటిస్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి మూడు ఫీట్లు ఉన్నా ముప్పై ఫీట్ల డైలాగులు కొడతారని, కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు మోసపోయామని గ్రహిస్తున్నారని కేటీఆర్ అన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు సమన్వయంతో పనిచేయాలని, పార్టీ బీ-ఫామ్ మీద జరిగే ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు తిరుగులేని విజయం అందించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు ఎవరి అత్త సొమ్ము కాదని, అవి రాజ్యాంగబద్ధంగా ప్రజలకు అందాల్సిన హక్కులని, ఏ ఎమ్మెల్యే వాటిని ఆపలేదని భరోసా ఇచ్చారు. గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ, ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా సాధించిన అభివృద్ధిని కేటీఆర్ వివరించారు.

## ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై త్వరలో నిర్ణయం

➢ మొదటి పేజి తరువాయి

అన్నారు. రాష్ట్రంలో కొత్తగా రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నధాన్యానికి బోనస్ చెల్లింపు, ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, రూ. 500 లకే సిలిండర్, 27 వేల కోట్ల రూపాయల మేరకు సున్నా వడ్డీకే మహిళా సమాఖ్యలకు రుణాలు, 4.5 లక్షల మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 61 వేల ఉద్యోగాల భర్తీ, సుదీర్ఘకాలం అపరిష్కృతంగా ఉన్న ఎస్సీ వర్గీకరణ సమస్యకు పరిష్కారం, వందేళ్లుగా జరగని బీసీ కులగణన చేపట్టడం, పేదలకు మంచి విద్యను అందించాలన్న ప్రయత్నాలు... ఇలా అనేక అంశాల్లో ప్రభుత్వం ఒక క్రమపద్ధతిలో అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళుతోందని ముఖ్యమంత్రి వివరించారు. ఒకవైపు ఆదాయాన్ని పెంచుకుంటూ దుబారాను తగ్గిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం జరక్కుండా ప్రజలకు మేలు చేయాలన్నదే ప్రభుత్వ తాపత్రయమని ఒక ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి గారు చెప్పారు. కృష్ణా, గోదావరి జలాలపై తెలంగాణ హక్కులకు సంబంధించి పూర్తి వివరాలతో శాసనసభలో చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

## కాంగ్రెస్ అగ్రనేతలకు వేధింపులు

**నిరసనలకు కాంగ్రెస్ దిగడంతో ఉద్రిక్తత**

హైదరాబాద్,డిసెంబర్18 నగరంలోని గాంధీభవన్ వద్ద భారీగా పోలీసులను మోహరించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌ను ఈడీ కేసులతో వేధిస్తున్నారని పార్టీ శ్రేణులు ఆరోపించాయి. ఈ నేపథ్యంలో ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన ర్యాలీకి సిద్ధమయ్యారు. భాజపా కార్యాలయం వరకు వెళ్లేందుకు పెద్దఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ నిరసనకు అనుమతి లేదని చెప్పారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో పాటు ముఖ్యనేతలు గాంధీభవన్‌కు చేరుకున్నారు. నిరసనకు పోలీసుల నిరాకరించడంతో నేతలు అక్కడే బైఠాయించారు. భాజపాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో వీబీ జీ రామ్ జీ' బిల్లుకు లోక్‌సభ ఆమోదం

➢ మొదటి పేజి తరువాయి

ఉద్దేశించిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్' (వీబీ జీ రామ్ జీ) బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాలు పెద్దఎత్తున నిరసన వ్యక్తంచేశాయి. వారి ఆందోళన నడుమ స్పీకర్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లు కు ఆమోదం లభించింది. ఈ సమయంలో విపక్ష ఎంపీలు వెల్‌లోకి వచ్చి నిరసన చేపట్టాయి. కొందరు ప్రతిపక్ష నేతలు 'వీబీ జీ రామ్ జీ' బిల్లు ప్రతులను చించి విసిరేశారు. ఈ గందరగోళం నేపథ్యంలో లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడింది.అంతకుముందు బిల్లు తీరుపట్ల మరింత ఆగ్రహానికి గురైన విపక్ష సభ్యులు.. బిల్లు ప్రతులను చించి పడేశారు. వీరి ఆందోళనల మధ్యే బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, డీఎంకే నాయకులు టీఆర్ బాలు, సమాజ్‌వాదీ పార్టీ నాయకులు ధర్మేంద్ర యాదవ్ సహా పలువురు విపక్ష పార్టీల సభ్యులు.. జీ రామ్‌జీ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లుకు వ్యతిరేకంగా సభలో ఆందోళన చేపట్టారు. ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించడం అంటే జాతిపితను అవమానించడమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లుతో రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని ఆరోపించారు. మరోవైపు జీ రామ్‌జీ బిల్లును కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమర్థించారు. బిల్లుపై లోక్‌సభలో మాట్లాడిన శివరాజ్ సింగ్.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలకు నెహ్రూ పేరును పెట్టిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోందని విమర్శించారు. ప్రభుత్వానికి పేర్లు మార్చాలనే దురుద్దేశం ఉందంటూ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను సైతం ఆయన ఖండించారు. పేర్లు మార్చాలనే ఉద్దేశం కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం కేవలం పనిపై మాత్రమే దృష్టి పెడుతోందని చెప్పుకొచ్చారు. అందరితో చర్చించిన తర్వాతే కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని కేంద్రమంత్రి ఉద్ఘాటించారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కామెంట్స్‌పై ప్రతిపక్ష సభ్యులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు ఎంపీలు సభ వెల్‌లోకి ప్రవేశించి.. బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బిల్లు ప్రతులను చించేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా మాట్లాడుతూ.. 'కాగితాలను చించివేయడానికి ప్రజలు మిమ్మల్ని ఇక్కడికి పంపలేదు. దేశం మిమ్మల్ని చూస్తోంది.' అని విపక్ష సభ్యులను హెచ్చరించారు. అంతకుముందు బిల్లుపై

చర్చ సందర్భంగా విపక్షాల ఆరోపణలకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బదులిచ్చారు. మహాత్మాగాంధీ సిద్ధాంతాలకు అనుగుణంగానే మోదీ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. బాపూ సిద్ధాంతాలను కాంగ్రెస్ సర్కారు చంపేసింది. కానీ, ఎన్డీయే ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తోంది. పీఎం ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, స్వచ్ఛభారత్ మిషన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలతో గాంధీజీ కలలను మేం సాకారం చేస్తున్నాం అని తెలిపారు. ఈ సందర్భంగా గత కాంగ్రెస్ పాలనపై ఆయన విరుచుకుపడ్డారు. తొలుత ఉపాధి హామీ పథకానికిఎన్‌ఆర్‌జిఎ అనే పేరు ఉండేది. ఆ తర్వాత 2009లో లోక్‌సభ ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరు చేర్చింది. అంతేకాదు.. వారి హయాంలో ఈ పథకం అమలులో అనేక లోటుపాట్లు చోటుచేసుకున్నాయి. కూలీలపై ఎక్కువ ఖర్చు చేసి.. మెటీరియల్ కొనుగోలుకు తక్కువ వెచ్చించారని చౌహాన్ మండిపడ్డారు. పేరు మార్పుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ విమర్శలను ప్రస్తావిస్తూ.. గతంలోనే అనేక పథకాలకు కాంగ్రెస్ గాంధీ-నెహ్రూ పేర్లు పెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. పల్లె ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా దాదాపు రెండు దశాబ్దాల కిందట 'ఎన్‌ఆర్‌ఈజీఏ' చట్టాన్ని 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చింది. తర్వాత 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చారు.

అనంతరం సభను వాయిదా వేశారు.

# నేడు నగరానికి కేంద్ర ఎన్నికల కమిషనర్ రాక

➢ మొదటి పేజి తరువాయి

మహా హారతి కార్యక్రమంలో పాల్గొని, స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ సందర్శనలో హైదరాబాద్‌లోని చారిత్రక ప్రదేశాలైన గోల్కొండ కోట, చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం వంటి వాటినీ సందర్శించే అవకాశం ఉంది. అనంతరం.. డిసెంబర్ 21న హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో తెలంగాణకు చెందిన బూత్ లెవల్ ఆఫీసర్ల తో జ్ఞానేష్ కుమార్ సమావేశమై.. ఎన్నికల ప‌క్రియపై మార్గదర్శకాలు, దిశానిర్దేశం చేయనున్నారు.ఈ సమావేశం ఎన్నికల విధానాలను మరింత బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషించే అవకాశముందని తెలుస్తోంది. సీఈసీ జ్ఞానేష్ కుమార్ సందర్శన రాష్ట్ర ఎన్నికల యంత్రాంగానికి మరింత ఊతమివ్వనుందని అధికారులు భావిస్తున్నారు. అదేరోజు రాత్రి తిరిగి ఢిల్లీ వెళతారు.

# ప్రజల జీవితాలు మార్చటమే విజయం

➢ మొదటి పేజి తరువాయి

సేవలు అందించాలని కోరారు. కొన్ని సందర్భాల్లో ప్రశంసలతోపాటు విమర్శలు కూడా వస్తాయని, అవన్నీ ప్రజల కోసమే అన్న భావనతో ముందుకెళ్లాలని సూచించారు. సివిల్ సర్వెంట్ల నుంచి ఈ దేశం పరిపూర్ణత(పర్ఫెక్షన్)ను మాత్రమే ఆశించడం లేదని, అంతకంటే ఎక్కువగా నిజాయితీ (సిన్సియారిటీ)ని కోరుకుంటోందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. గవర్నెన్స్ అంటే ఫైళ్లు, నిబంధనలు కాదని.. ప్రజలతో మమేకమయ్యే బంధమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంసీహెచ్‌ఆర్‌డీ వైస్ చైర్మన్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న వారిలో 203 మంది ఐఏఎస్, సీసీఎస్ అధికారులున్నారు.

## స్థానిక ఎన్నికల్లో బలపడ్డాం

**బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు**



యాదాద్రిభువనగిరి,డిసెంబర్18 స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన బీజేపీ సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పాల్గొన్నారు. దీనిలోభాగంగా ఆయన మాట్లాడుతూ.. ' యాదాద్రి భువనగిరి జిల్లాలో 4 సర్పంచులు 20 మంది ఉపసర్పంచ్లు 1000 వార్డులు గెలిచాం. రాష్ట్రంలో 900 సర్పంచులు 1200 ఉపసర్పంచ్లు 10,000 మంది వార్డులను గెలిచాం. గతంలో 162 సర్పంచ్ స్థానాలను ఉండేది. గ్రామీణ ప్రాంతాలలో కూడా బీజేపీ బలం పెరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ అధికార బలంతో, అవినీతి, అరాచకంతో గెలిచింది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం బీజేపీ పథకాల పేరు మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. బీఆర్‌ఎస్ పార్టీ పని అయిపోయింది వారి అవినీతి గురించి వారి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో మినిస్టర్ పీఏలు తుపాకులు పెట్టి బెదిరిస్తున్నారు, రాజ్యాంగం మీద గౌరవం లేని వ్యక్తి రాహుల్ గాంధీ. బీఆర్‌ఎస్ పార్టీనే ఫిరాయింపుల మొదటి ప్రోత్సహించింది. ప్రభుత్వం ఒత్తిడితో స్పీకర్ రాజ్యాంగం వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు. రాహుల్ గాంధీ సోనియాగాంధీ వారి వారి కేసులలో బెయిల్ పై ఉన్నారు. బీజేపీ వారిపై కేసు పెట్టలేదు దర్యాప్తు సంస్థలు కేసు పెట్టాయి. మా పార్టీ కార్యాలయంలపై దాడి చేస్తే లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ వస్తే కాంగ్రెస్ పార్టీదే పూర్తి బాధ్యత' అని రామచంద్రరావు పేర్కొన్నారు.

# హెచ్-1బీ ఇంటర్వ్యూలు అక్టోబరుకు వాయిదా!

➢ మొదటి పేజి తరువాయి

కోసం అపాయింట్‌మెంట్ గడువును అమెరికా వచ్చే ఏడాది అక్టోబరుకు పొడిగించింది. వాస్తవానికి డిసెంబరు, జనవరి నెలల్లో జరగాల్సిన హెచ్-1బీ, హెచ్-4 వీసాల ఇంటర్వ్యూలను ఫిబ్రవరి, మార్చి నెలలకు రీషెడ్యూల్ చేసినట్లు ఇటీవల పలువురు దరఖాస్తుదారులకు అమెరికా దౌత్య కార్యాలయం అధికారులు సమాచారం ఇచ్చారు. ఇప్పుడు దీన్ని అక్టోబరుకు వాయిదా వేశారని చెబుతున్నారు. దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను జల్లెడ పట్టడానికి అదనపు సమయం పడుతుండటమే దీనికి కారణమని ఇమిగ్రేషన్ అధికారులు వెల్లడించారు. తాజా పరిణామాలతో అంతర్జాతీయ ప్రయాణాల కోసం టికెట్లు బుక్ చేసుకున్న వారితో పాటు వీసా స్టాంపింగ్ కోసం భారత్‌కు తిరిగొచ్చిన వందలాది మంది తమ వీసా ఇంటర్వ్యూలు పదేపదే వాయిదా పడుతుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు, ప్రస్తుతం భారత్‌లో ఉండి వీసా అపాయింట్‌మెంట్ కోసం ఆరు నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం వాయిదా పడినవారు ముందు తమ ఉద్యోగాన్ని కాపాడుకోవాలని ఇమిగ్రేషన్ నిపుణులు సూచిస్తున్నారు. కంపెనీల నుంచి లాంగ్ లీవ్ తీసుకోవడం లేదా ఇంటినుంచి పనిచేసేందుకు అనుమతి తీసుకోవాలని చెబుతున్నారు.

## నాంపల్లి కోర్టుకు బాంబు బెదరింపు

హైదరాబాద్,డిసెంబర్18 నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపు వచ్చింది. కోర్టులో బాంబు పెట్టామంటూ గుర్తుతెలియని వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ రోజు ఉదయం 11.30 గంటల ప్రాంతంలో బెదిరింపు మెయిల్‌ను పంపారు. నేడు రెండు గంటల సమయంలో కోర్టును పేల్చివేస్తామంటూ దుండగులు ఆ మెయిల్‌లో పేర్కొన్నారు. దాంతో కోర్టులో ఉన్న వారిని పోలీసులు బయటకు పంపిస్తున్నారు. కోర్టు హాల్స్ మొత్తం కాళీ చేపిస్తున్నారు. బాంబు బెదిరింపుతో ఒక్కసారిగా అలర్ట్ అయిన పోలీసులు. వెంటనే బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ టీం రంగంలోకి దిగి తనిఖీలు చేపట్టారు. కోర్టు ఆవరణలో అణువణువూ గాలిస్తున్నారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి పేలుడు పదార్థాలు లభించినట్లు అధికారిక సమాచారం లేదు.

## భర్త ఓడిన చోట భార్య గెలుపు

సిద్దిపేట,డిసెంబర్18 ఓడిన చోటే గెలవాలన్న సామెతను ఓ మహిళ రుజువు చేసింది. గత ఎన్నికల్లో భర్త ఓడిపోతే ఈ ఎన్నికల్లో పోటీ చేసి భార్య గెలిచింది. గత ఎన్నికల్లో సిద్దిపేట మండలంలోని చల్లాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా రమేష్ పోటీ చేసి ఒక్క ఓటుతో ఓటమి పాలయ్యారు. ప్రస్తుత ఎన్నికల్లో అతని భార్య రోజా భారీ మెజారిటీతో విజయం సాధించారు. 2019లో చల్లాపూర్ సర్పంచ్ స్థానాన్ని బీసీ జనరల్‌కు కేటాయించారు. అప్పట్లో రమేష్ పోటీ చేసి ఒక్క ఓటుతో ఓటమి చెందారు. ప్రస్తుతం ఈ జీపీని బీసీ మహిళకు కేటాయించారు. దీంతో రమేష్ తన భార్య రోజాను కాంగ్రెస్ మద్దతుతో బరిలో దింపారు. ఆమె సమీప ప్రత్యర్థిపై 558 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. గ్రామస్తులు రమేష్ దంపతులను ఘనంగా సన్మానించారు. దోమ మండలంలోని పెద్దతండాచిన్నతండా పంచాయతీలో బుధ వారం నిర్వహించిన సర్పంచ్ ఓట్ల కౌంటింగ్ నువ్వా..నేనా.. అన్నట్లుగా సాగింది. ఇక్కడ కాంగ్రెస్ బలపర్చిన నేనావత్ లక్ష్మణ్, బీఆర్‌ఎస్ మద్దతుతో ఆంగోత్ గోపాల్ బరిలో ఉన్నారు. వీరి మధ్య సాగిన ఉత్కంఠ పోరులో ప్రత్యర్థి లక్ష్మణ్‌పై మూడు ఓట్ల స్వల్ప తేడాతో గోపాల్ విజయం సాధించారు.

## ఒక్క ఓటుతో గెలిచిన కార్మికుడు

జగిత్యాల,డిసెంబర్18 మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జగిత్యాల జిల్లాలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. బుగ్గారం మండలం సిరికొండలో ముగ్గురు అభ్యర్థులు బరిలో నిలవగా.. ఖతార్ నుంచి ఏడాదిన్నర క్రితం స్వగ్రామానికి వచ్చిన పంచిత ధర్మరాజు స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో ఆయన ఒక్క రూపాయి కూడా పంచకుండానే గెలవడం, అదీ తన సమీప ప్రత్యర్థిపై ఒకే ఒక్క ఓటుతో నెగ్గడం మరింత ఆసక్తిని రేపింది. తాను రెండేళ్ల ప్రాయంలోనే తండ్రిని కోల్పోయానని,. మా అమ్మ మల్లమ్మ కష్టపడి నన్ను ఇంటర్ వరకు చదివించిందన్నారు. నాకు భార్య, ఇద్దరు కొడుకులు. ఉపాధి కోసం 15 ఏళ్ల పాటు ఖతార్‌లో ఉన్నాను. గ్రామంలో సర్పంచ్‌గా పోటీ చేద్దామని 18 నెలల క్రితమే స్వగ్రామానికి వచ్చాను. అక్కడ తొలుత కూలీగా, డ్రైవర్‌గా, ట్రాన్స్‌పోర్టు ఉద్యోగిగా పని చేశాను. తెలంగాణ ప్రజాసమితి అసోసియేషన్ ద్వారా గల్ఫ్‌లో నివసిస్తున్న వారికి, బాధితులకు సహాయంగా పలు కార్యక్రమాలు నిర్వహించాను. దీంతో తాను మరింతగా గ్రామ సేవలో పాల్గొనేందుకు సర్పంచ్ ఎన్నికల్లో నిలబడి గెలిచానని అన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు విజయవంతం

- కలెక్టర్ కోయ శ్రీ హర్షకు జిల్లా పంచాయతీ సిబ్బంది కృతజ్ఞతలు



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 18 అక్షరం న్యూస్

జిల్లాలో నిర్వహించిన 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు%--%2025 మూడు దశల్లో ఎటువంటి అవాంతరాలు లేకుండా సజావుగా, శాంతియుతంగా పూర్తైన సందర్భంగా జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది ఈరోజు గౌరవనీయ జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల నిర్వహణలో సమర్థ నాయకత్వం, సమన్వయం మరియు నిరంతర మార్గదర్శకత్వం అందించిన కలెక్టర్ గారికి ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ గారి దిశానిర్దేశంలో ముందస్తు ప్రణాళికలతో ఎన్నికల ప్రక్రియ ఎలాంటి అవరోధాలు లేకుండా విజయవంతంగా పూర్తి అయ్యిందని సిబ్బంది పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో జిల్లా పంచాయతీ శాఖ సిబ్బంది అందరూ చూపిన అంకితభావం, కష్టపడి చేసిన సేవలు మరియు కలిసికట్టుగా విధులు నిర్వర్తించిన తీరు అభినందనీయం అని అన్నారు. ప్రతి ఉద్యోగి తమకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించినందువల్లే గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా, శాంతియుతంగా పూర్తయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి శ్రీ వీర బుచ్చయ్య , డివిజనల్ పంచాయతీ అధికారి, పెద్దపల్లి శ్రీమతి దేవకీదేవి, డీపీఎంతో పాటు జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైరా మున్సిపలటీ బరిలో రేచర్ల వెంకటేష్

- రాజకీయాలకు అతీతంగా వెంకటేష్ కు పెరుగుతున్న మద్దతు..
- బరిలో నిలవాల్సిందే అంటున్న యువత..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్/ వైరా డిసెంబర్ 18 (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీలో పలు జనరల్ వార్డులపై యువ నాయకుడు యూత్ మంచి ఫాలోయింగ్ ఉన్న యువకుడు కష్టం వస్తే మేమున్నామని అండగా ఉండే సోదరులలో ఒక్కడైనా రేచర్ల స్వామి సీతమ్మ దంపతుల రెండవ కుమారుడైన రేచర్ల వెంకటేష్ త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల భారీలో నిలవనున్నాడు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని పలు జనరల్ వార్డులలో రేచర్ల వెంకటేశును బరిలో నింపేందుకు స్నేహితులు పలువురు రాజకీయ నాయకులు రాజకీయాలకు అతీతంగా బరిలో నింపేందుకు పూర్తిస్థాయిలో సలహాలు చేస్తున్నారు, రేచర్ల వెంకటేష్ స్థాయిలో ఉన్న ఓ రాజకీయ నాయకుడు ముఖ్య అనుచరుడు లా ఉన్నడు. . రేచర్ల వెంకటేష్ రేచర్ల శ్రీకాంత్ సోదరులతో ఓ బలమైన రాజకీయ పార్టీ సమావేలోచన జరిపి బరిలో దిగాలని చెప్పినట్లు సమాచారం. అయితే రేచర్ల వెంకటేష్ కు రేచర్ల యూత్ లో తనకంటూ ఓ ప్రత్యేకత చాటుకొని సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఆపదలో ఉన్నవారికి అండగా ఉన్నాడనే బలమైన వాదన ప్రజల్లో వినిపిస్తుంది. మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో బరిలో నిలబడేందుకు రేచర్ల వెంకటేష్ కు పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుంది. పలువురు రాజకీయాలకు కచ్చితంగా రేచర్ల వెంకటేష్ ను త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో నిలబడాలని విన్నపాలు కూడా వెలుగుతున్నాయి. అయితే పలువురు మాత్రం రేచర్ల వెంకటేష్ బరిలో నిలబడితే వార్ వన్ సై డే అనే వాదన కూడా వినిపిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో యువ నాయకుడు రేచర్ల వెంకటేష్ రాజకీయ భవిష్యత్తు కు పునాది వేయనున్నట్టు తెలుస్తుంది.

## బర్లిఫిట్ ఏరియాలో ఆక్రమణకు గురైన వక్ఫ్ బోర్డు భూమి

- ఆక్రమణకు గురైన భూమిలో సర్వే నిర్వహించిన వక్ఫ్ బోర్డు అధికారులు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ డిసెంబర్ 18/ అక్షరం న్యూస్‌బీ

బర్లిఫిట్ ఏరియాలో వక్ఫ్ బోర్డుకు చెందిన భూమి ఆక్రమణలకు గురైనట్లు సమాచారం అందడంతో వక్ఫ్ బోర్డు అధికారులు సర్వే నిర్వహించారు. భూమి హద్దులు, రికార్డులను పరిశీలించి రికార్డులో ఉన్న భూమి వివరాలతో కొలతలు చేపట్టారు. వక్ఫ్ బోర్డు భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టినట్లు ప్రాథమికంగా గుర్తించిన అధికారులు, సంబంధిత వివరాలను నమోదు చేశారు. వక్ఫ్ ఆస్తులను కాపాడే దిశగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. అక్రమ ఆక్రమణదారులపై నోటీసులు జారీ చేయడంతో పాటు, అవసరమైతే తొలగింపు చర్యలు కూడా చేపడతామని తెలిపారు. ఈ ఆక్రమణపై స్థానిక తహసిల్దార్ ను కలవడంతో ఈ సర్వే నేపథ్యం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# సర్పంచ్ ఎన్నికల్లో మమ్ములను గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు..

- అంబేద్కర్ నగర్ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్
- మర్సకట్ల ఇందిరా.. బాబు దంపతులు.
- ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత.. అరవింద్
- లండన్ నుంచి వచ్చి ఓటు వినియోగించుకున్న





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ డిసెంబర్ 18 (అక్షరం న్యూస్)

తల్లాడ మండల పరిధిలోని అంబేద్కర్ నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మర్సకట్ల ఇందిరా (99) ఓట్లు మెజార్టీతో ఘనవిజం సాధించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్మర్సకట్ల ఇందిరా బాబు దంపతులు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో అధిక ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా గ్రామంలో సమస్యలైన ప్రధాని రహదారి నుండి వైరా చెరువు కట్టకు వెళ్లే రోడ్డును తారు రోడ్డు లేదా సిమెంటు రోడ్డును నిర్మించేందుకు ప్రధాన లక్ష్యం ఇంకా ఎవరికైతే ఇందిరమ్మ ఇల్లులు , ఇళ్ల స్థలాలు రానివారు ఉన్నారో వారందరికీ ఇచ్చే బాధ్యత మాదాని అన్నారు. గ్రామంలోని డ్రైనేజ్ వ్యవస్థను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే మట్టారాగమయి దయానంద్ సహకారంతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి కావాల్సిన నిధులను తెచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు. అదే గ్రామానికి చెందిన మస్కకట్ల అరవింద్ లండన్ లో ఉద్యోగం చేస్తున్నాడు 17 తారీకు అంబేద్కర్ నగర్ గ్రామంలో స్థానిక ఎన్నికల నేపథ్యంలో తన పెద్దమ్మ మస్కట్ల ఇందిరా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విషయం తెలుసుకొని తన అమూల్యమైన ఓటు వినియోగించుకునేందుకు లండన్ నుంచి వచ్చి ఆమెకు ఓటు వేసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యతని ఓటు హక్కును వినియోగించుకుని ఆయన కోరారు.

## బంజారా లంబాడి జీవన చిత్రీకరణకు ఉప్పు ముత్యంకు తృతీయ బహుమతి





ఓదెల/పెద్దపల్లి డిసెంబర్ 18(అక్షరం న్యూస్)

ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన ఉప్పు ముత్యం ఫోటోగ్రఫీ రంగంలో మరో ఘనత సాధించారు. ప్రాముఖ్య ఫోటోగ్రాఫర్ హుస్సేన్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 8వ జాతీయ సాయి ఫోటోగ్రఫీ వర్క్‌షాప్‌లో పాల్గొని తృతీయ బహుమతి గెలుచుకున్నారు. ఈ నెల 15 నుంచి 17 వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం వెల్నాడు%--%రాళ్లబండ గ్రామంలో బంజారా లంబాడి గ్రామీణ జీవన శైలిపై ఈ వర్క్‌షాప్ నిర్వహించారు. ఇరు రాష్ట్రాల నుంచి సుమారు 50 మంది ఫోటోగ్రాఫర్లు పాల్గొని లంబాడి గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానాన్ని తమ కెమెరా కళ్లతో ఆవిష్కరించారు. గ్రామీణ బంజారా లంబాడి జీవన విధానాన్ని భవిష్యత్ తరాలకు కళ్లకు కట్టినట్టుగా చూపించేలా తీసిన చిత్రాలు విశేష ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీల్లో లంబాడి జీవనాన్ని సహజ నేచురల్ లైట్‌లో అద్భుతంగా చిత్రీకరించిన చిత్రానికి తృతీయ బహుమతి గా ఉప్పు ముత్యంను ఎంపిక చేశారు. ఈ అవార్డును హుస్సేన్ ఖాన్, తుమ్మ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ముత్యం మాట్లాడుతూ,, ప్రకృతితో మమేకమై నేచర్ లైట్‌లో చిత్రీకరించడం గొప్ప అనుభూతినిచ్చిందని, అంతరించిపోతున్న బంజారా లంబాడి గిరిజనుల జీవన విధానాన్ని ఫోటోగ్రఫీ ద్వారా భద్రపరచడం ఎంతో సంతోషకరమని తెలిపారు. విజయవంతమైన వర్క్‌షాప్‌ను నిర్వహించిన హుస్సేన్ ఖాన్, కిషన్ నాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.





# హుజురాబాద్ నియోజకవర్గంలో బీజేపీ హవాలి

- ఈటల చరిష్మా తో బీజేపీకి మెజారిటీ సర్పంచ్ స్థానాలు
- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు



కరీంనగర్/జమ్మికుంట/డిసెంబర్ 18/అక్షరం న్యూస్:

ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి తన సత్తాను చాటుకుందని,మెజార్టీ సర్పంచ్ స్థానాలు సాధించి మరోసారి బిజెపికి తిరుగు లేదని నిరూపించుకుందని బీజేపీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్ లు అన్నారు. జమ్మికుంట లో బీజేపీ నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు పెద్దఎత్తున ఘన విజయం సాధించారని,కొన్ని గ్రామాల్లో బీజేపీ మద్దతుతో కూడా సర్పంచులు గెలిచారని వారు తెలిపారు. ముఖ్యంగా ఈటల రాజేందర్ కు హుజురాబాద్ నియోజకవర్గంతో ఉన్న అనుబంధంతో ఆయన సపోర్ట్ చేసిన అభ్యర్థులను ప్రజలు అధిక స్థానాల్లో గెలిపించి ఆశీర్వదించారని, హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు ఎల్లప్పుడూ ఈటల రాజేందర్ కి అండగా, బీజేపి వైపు వుంటారణడానికి సర్పంచ్ ఎన్నికల్లో వచ్చిన తీర్పే నిదర్శనం అని బీజేపీ నాయకులు తెలిపారు. ఈటల రాజేందర్ పైన హుజూరాబాద్ నియోజక వర్గ ప్రజలకు ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గెలిచిన సర్పంచులు గొప్పగా పనిచేయాలని వారు కోరారు. ప్రతిపక్ష పార్టీలు పనికట్టుకుని ఈటల రాజేందర్ పైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఇవి ఎక్కువ రోజులు నడవవని వీటిని ప్రజలు గమనిస్తున్నారని మండిపడ్డారు. కొన్ని పత్రికలు, పెడ్ సోషల్ మీడియా సంస్థలు పని కట్టుకుని ఈటల రాజేందర్ పైన విష ప్రచారాలు చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని, వాస్తవాలు తెలుసుకొని రాయాలని, అప్పుడే పత్రికల పట్ల ప్రజలకు విశ్వాసం కలుగుతుందని బీజేపీ నాయకులు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు, హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, కమలాపుర్ సర్పంచ్ పబ్బు సతీష్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్,బీజేపీ జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్, మహిళా మోర్చా నాయకురాలు రమా రెడ్డి, ఇటుకాల స్వరూప, శనిగరం సర్పంచ్ కొత్తపల్లి రాజు, గుండేడు సర్పంచ్ మేకల సుజాత రవి, భీంపల్లి ఉప సర్పంచ్ మునిగే రాజు, మౌటం వెంకటేష్ కొమ్ము అశోక్,పల్లపు రవి,మోతే స్వామి,రవిచెందర్ రెడ్డి,మోడెమ్ రాజు, ఉడుగుల రవి, ఉడుగుల మహేందర్, కొండపర్తి ప్రవీణ్ బొజ్జ శరత్,గోవింద రెడ్డి, పోడేటి అనిల్ పసునుటి శివ,బల్సుకూరి సురేష్,గుర్రపు పరశురామ్,నాగపూరి విజయ్,సమ్మిరెడ్డి,లల్లు తదితరులు పాల్గొన్నారు.

# మేజర్ గ్రామపంచాయతీ బిఆర్ఎస్ కైవసం కాంగ్రెస్.లో కల్వరం




ఓదెల పెద్దపల్లి డిసెంబర్ 18(అక్షరం న్యూస్)

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓరాహెూరీ పోటీలో మద్యం ఏరులైన పారిన వేల కరెన్సీ కరకు నోట్లు చేతులు మారిన వేల ఇంటింటికి. రాత్రి ముసుగు వేసుకొని ప్రజలకు నెరజాన అందించి ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీకి మండలంలోని ఓదెల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా టిఆర్ఎస్ అభ్యర్థి గెలవడంతో కాంగ్రెస్ పార్టీలో కలవరం మొదలైంది. హేమ ఏమీలు పోటీలో దిగడంతో కేవలం బి ఆర్ ఎస్ కే ప్రజలు పట్టం కట్టడం దేనికి సూచిక. మండలంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక పవనాలు మొదలైనట్టేనా! ఈ ప్రభావం రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయని పలువురు చర్చించుకుంటున్నారు మండలానికి ఒక దిక్సూచి అయిన ఓదెల గ్రామం ఆ గ్రామం పంచాయతీ బిఆర్ఎస్ కైవాసం చేసుకోవడం చర్చనీ అంశంగా మొదలైంది ఈ విషయం కాంగ్రెస్ పార్టీకి మింగుడు పడడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా జీలకుంట గ్రామంలో సర్పంచ్ గా గెలుపొందిన బిజెపి గెలుపును కూడా కాంగ్రెస్ పార్టీ జీరి?ంచుకోలేకపోతుందని చర్చ జోరుగా సాగుతుంది వార్డు సభ్యులు మొత్తం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న సర్పంచ్ మాత్రం బిజెపికి ఇవ్వడం దేనికి సాంకేతమని కొంతమంది చర్చ జోరుగా సాగుతుంది అంతేకాకుండా ఇంకా రెండు గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ కైవసం చేసుకోవడం జరిగింది రాబోయే జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో పార్టీ గుర్తు ఉంటుంది కాబట్టి కాంగ్రెస్ పార్టీపై ప్రభావం పడే అవకాశం కనబడుతున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు రైతులకు సకాలంలో ఎరువులు ఇవ్వకపోవడం సకాలంలో రుణమాఫీ చేయకపోవడం హామీ ఇచ్చిన పథకాలను నెరవేర్చకపోవడం సన్న వడ్లకు బోనస్ వెయ్యకపోవడం కల్యాణ లక్ష్మి తులం బంగారం ఇవ్వకపోవడం పెన్షన్స్ పెంచకపోవడం నిరుద్యోగ భ ృతి ఇవ్వకపోవడం ఈ ఎన్నికలపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని పలువురు చర్చించుకుంటున్నారు జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి నల్లేరు మీద నడకే అని మండలంలో గుసగుసలాడుతున్నారు ప్రతి గ్రామంలో ప్రజలను విపరీతమైనటువంటి భయభ్రాంతులకు గురిచేసి ఓటును లాక్కున్నారనే చర్చ కూడా సాగుతుంది . వీటన్నిటిని అధిగమించి ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలకు ఎలా ముందుకు వెళ్లాలో కాంగ్రెస్ వర్గాల్లో తలనొప్పిగా మారిందని కొంతమంది కాంగ్రెస్ నాయకులు నిరుత్సాహం మొదలైంది ఏది ఏమైనా ప్రజలను భయభ్రాంతులను చేసి ఓటు వేయించుకొని గద్దెనెక్కిన నాయకులు ఏం సాధిస్తారో చూడాలని కొంతమంది కొన్ని వేల మంది ప్రశ్న!

# స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన

# సర్పంచ్ కోడూరు ఉమాదేవి ఘన సన్మానం..






- **ఎమ్మెల్యే సండ్రా ను కలిసిన గొల్లగూడెం సర్పంచ్**
- **కోడూరు ఉమాదేవి వీర కృష? దంపతులు..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/ డిసెంబర్ 18 (అక్షరం న్యూస్)

ఇటీవల 17వ తారీఖున జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన తల్లాడ మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ కోడూరు ఉమాదేవి వీర క ృష? దంపతులు ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలుపొందిన సందరరేగా గురువారం ఖమ్మం లోని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యనుఆయన క్యాంపు కార్యాలయంలోమర్యాదపూర్వకంగా గొల్లగూడెం గ్రామం పెద్దలతో కలిశారు, ఈ సందరరేగాఎమ్మెల్యే సండ్ర కు కోడూరు వీర క ృష?ను ప్రత్యేకంగా అభినందించారు, సర్పంచ్ దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామంలోని రాజకీయ పరిస్థితులపై కొద్ది కొద్దిసేపు ముచ్చటించారు. పంచాయతీ గ్రామ ఎన్నికలలో తనదైన పాత్రను పోషించి విజయానికి కారుకులైన ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఇస్నేపల్లి అశోక్ నీ ప్రత్యేకంగా అ బి న ం ద ి ం చా ర ు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇసునేపల్లి వీరయ్య,ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు అశోక్, పెద్ద మాదిగ వెంకటేశ్వర్లు, పగిడిపల్లి నానయ్య, పగిడిపల్లి గోపయ్య, పుల్లారెడ్డి, ఇశ్నేపల్లి మోషే, గ్రామ పెద్ద గొల్లమందల సింహాద్రి, దావీదు, ఉప సర్పంచ్ నాగలక్ష్మి, క ృష?, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.







## హద్దుమీరిన అభిమానం

### నిధి అగర్వాల్‌కు చేదు అనుభవం

కొన్నిసార్లు అభిమానం హద్దులు దాటితే అది అభిమానంగా కాకుండా వేధింపుగా మారుతుంది. ముఖ్యంగా హీరోయిన్ల విషయంలో కొంతమంది అభిమానుల ప్రవర్తనపై ఇప్పటికే తీవ్ర విమర్శలు వస్తున్నాయి. తాజాగా ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' హీరోయిన్ నిధి అగర్వాల్‌కు ఇలాంటి షాకింగ్ అనుభవమే ఎదురైంది. ఆమెను చుట్టుముట్టిన అభిమానులు తోసేసుకుంటూ హీరోయిన్‌పైకి ఎగబడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రభాస్ హీరోగా నటిస్తున్న హారర్ కామెడీ థ్రిల్లర్ 'రాజాసాబ్'లో ముగ్గురు హీరోయిన్లలో నిధి అగర్వాల్ ఒకరు. ఈ చిత్రంలోని 'సహన సహన' పాటను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని లూలూ మాల్‌లో సాంగ్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు నిధి అగర్వాల్‌తో పాటు మరో హీరోయిన్ రిధి కుమార్ కూడా హాజరయ్యారు. సాంగ్ లాంచ్ కార్యక్రమానికి భారీగా అభిమానులు తరలివచ్చారు. ఈవెంట్ జరుగుతున్నంతసేపూ స్టేజ్ ముందు గుమిగూడిన అభిమానులు తోసుకుంటూనే కనిపించారు. అయితే ఈవెంట్ ముగిసిన తర్వాత పరిస్థితి మరింత దారుణంగా మారింది. నిధి అగర్వాల్ బయటకు వెళ్లే సమయంలో ఒక్కసారిగా అభిమానులు ఆమెపైకి ఎగబడారు. తోసుకుంటూ ముందుకు రావడం, చేతులు వేయడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. సెక్యూరిటీ సిబ్బంది తీవ్రంగా శ్రమించడంతో చివరికి నిధి అగర్వాల్ కారులోకి ఎక్కగలిగింది. కారులో కూర్చోగానే ఆమె 'ఓ మై గాడ్' అంటూ షాక్‌కు గురైన దృశ్యాలు వీడియోల్లో కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' సినిమా 2026 సంక్రాంతికి విడుదల కానుంది. జనవరి 9న థియేటర్లలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

## తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్,

## గులాబీ జెండా పదిలం ..మాజీ ఎంపీ నామ

- **పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయాలు అధికార పార్టీకి చెంపపెట్టు .. మాజీ ఎంపీ నామ**
- **బిఆర్ఎస్ శ్రేణులు చేసిన పోరాటం ప్రశంసనీయం ..మాజీ ఎంపీ నామ**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 18 (అక్షరం న్యూస్)

తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్, గులాబీ జెండా పదిలంగా ఉందన్న విషయం ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలతో స్పష్టమైందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో మూడు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతుతో గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు నామ అభినందనలు తెలిపారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడాఇదే ఐక్యత, ఇదే ఉత్సాహంతో పని చేస్తే ఘన విజయం సాధ్యమని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి క ృషి చేయాలన్నారు. గ్రామ ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనను మరోసారి చూడాలనే ఆకాంక్ష బలంగా ఉందన్నారు. అధికార పార్టీ ఆగడాలకు తట్టుకొని కూడా బిఆర్ఎస్ మద్దతుతో పోటీ చేసి గెలుపొందిన ప్రజాప్రతినిధుల విజయం అధికార పార్టీకి చెంపపెట్టులాంటిదని అన్నారు. ఒత్తిళ్లు, బెదిరింపులు, అడ్డంకులు ఎదురైనా ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు గ్రామీణ స్థాయిలో బిఆర్ఎస్ శ్రేణులు చేసిన పోరాటం ప్రశంసనీయమన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, గెలిచినా ఓడినా గ్రామాల అభివ ృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. గ్రామ పాలనలో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పాత్ర కీలకమని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని గెలిచిన ప్రజాప్రతినిధులు ఆ నమ్మకాన్ని మరింత బలపర్చే విధంగా పనిచేయాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో అభివ ృద్ధి జరిగిందని, అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలై గ్రామాల రూపురేఖలు మారాయని అన్నారు. అదే అభివ ృద్ధి దిశను కొనసాగించాల్సిన బాధ్యత ఇప్పుడెన్నికైన ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.

## తల్లాడ మండల రైతన్నని కి

## డిసెంబర్ 20 నుండి ఈ యాప్ ప్రారంభం..

- **మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 18 తల్లాడ(అక్షరం న్యూస్)

తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్ విలేకరులతో మాట్లాడుతూ..తల్లాడ మండల రైతులకు రబీ సీజన్‌లో యూరియా కోసం అనవసర రద్దీ, ఆందోళన నివారించేందుకు తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇంటి నుంచే యూరియా బుకింగ్ చేసుకునే మొబైల్ యాప్‌ను ప్రవేశపెడుతున్నట్లు తెలియజేశారు డిసెంబర్ 20 నుండి ఈ యాప్ ప్రారంభం కానుంది..ఈ యాప్ ద్వారా రైతులు సమీప డీలర్ల వద్ద మరియు జిల్లా వ్యాప్తంగా యూరియా లభ్యతను తెలుసుకోవచ్చు. అవసరమైన యూరియా పరిమాణాన్ని ముందుగానే బుక్ చేసి, అనుకూలమైన డీలర్‌ను ఎంపిక చేసుకునే సౌకర్యం కల్పిస్తం జరుగుతుందని తెలిపారు.

బుకింగ్ పూర్తైన అనంతరం రైతులకు బుకింగ్

ఐడి అందించబడుతుంది. ఆ ఐడి ఆధారంగా యూరియాను పొందవచ్చు అని ఆయన అన్నారు.పంట రకం మరియు సాగు విస్తీర?ం ఆధారంగా యూరియా పరిమాణం లెక్కించబడుతుంది. ఆధార్ ధ ృవీకరణతో పాటు భూమి యజమాని వివరాలు సమర్పించి కౌలు రైతులు/ ఎన్ ఓఎస్ డిఎస్ రైతులు/. ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూమి కలిగిన రైతులు కూడాలి ఈ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకునే అవకాశం కల్పించబడింది.ఏవైనా సమస్యలు ఎదురైతే వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈవోలు) ద్వారా లేదా ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ ద్వారా సహాయం పొందవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా ఆందోళనతో కొనుగోళ్లు నివారించి, న్యాయమైన మరియు పారదర్శక యూరియా పంపిణీని నిర్ధారించడం, నిజమైన సాగుదారులకు మాత్రమే యూరియా సరఫరా చేయడం మరియు సమతుల్య ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన జిల్లా

## కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీను ..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్/ వైరా 18 (అక్షరం న్యూస్)

కొనిజర్ల మండల పరిధిలోని పెద్ద మునగాల గ్రామం చెదిన ముల్లగిరి రత్తయ్య ధనమ్మ ల మనుమరాలు ఓనీల వేడుకకు జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేగల మరియమ్మ వెంకటేశ్వర్లు .సోల శ్రీను ముల్లగిరి నవీన్ బైరమ్ బాలరాజు తలారి ప్రేమ్ చందు పరికపల్లి వెంకన్న చాపలమడుగు వెంకన్న అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి డీఎం అండ్ హెచ్‌వోగా డా. కె. ప్రమోద్ కుమార్ బాధ్యతల స్వీకరణ



పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 18 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా (%ణవీడఘా%) డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో డాక్టర్ వి. వాణిశ్రీ కూడా పాల్గొన్నారు. ఇంతకాలం ఇన్‌చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా విధులు నిర్వహించిన డాక్టర్ వి. వాణిశ్రీ యథావిధిగా ప్రోగ్రాం అధికారి (ఎం. హెచ్. ఎన్)గా పెద్దపల్లిలోనే కొనసాగనున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ ఆర్‌బీఎస్‌కే సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని, కార్యక్రమాల అమలుపై పలు సూచనలు, దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించేందుకు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ ఆరోగ్య కార్యక్రమాల ప్రోగ్రాం అధికారులు, ఆర్‌బీఎస్‌కే డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ కార్డు లబ్ధిదారులు ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్– 18 అక్షరం న్యూస్‌బీ

రేషన్ కార్డు లబ్ధిదారులు ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రతీ రేషన్ కార్డుదారు తన యొక్క వేలిముద్ర సహాయంతో 100% %జు–ఖ్జ% పూర్తి చేసుకోవాలని , జిల్లాలో ఇప్పటివరకు 76.29% మాత్రమే పూర్తి చేసుకున్నారని, మిగిలిన (1,68,272) రేషన్ కార్డు లబ్దిదారులు, (5) సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకున్నవారు వారియొక్క నివాస సమీపంలో అందుబాటులో వున్న రేషన్ షాపునకు వెళ్ళి తమ యొక్క %వ–ఖ్జ% తప్పక పూర్తిచేసుకోవలని అన్నారు. 5 సంవత్సరాల వయసు పూర్తి కాని పిల్లలకు %వ–ఖ్జ% నుండి మినహాయింపు ఇవ్వడమైనది. %ఖీూ% షాపు డీలర్లు కూడా వారియొక్క రేషన్ షాపులను తెరచివుంచి %వ–ఖ్జ% పూర్తిచేయుటకు సహకరించలని,రేషన్ షాపులయందు ఈ విషయంలో కార్డు దారులతో సహకరించి, %వ–ఖ్జ% పూర్తి చేయాలని, ఈ విషయంలో వారు వారి షాపునందు ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎన్‌టిపిసి మేడిపల్లి సెంటర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

రామగుండం:

జ్యోతినగర్ ప్రగతి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ శిబిరం ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లోని సాయి సేవ సమితి ప్రాంగణంలో జరుగుతుందని వారు వెల్లడించారు. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్యుల సూచనలు, మార్గదర్శకత్వం అందిస్తారని తెలిపారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి, తదుపరి చికిత్సకు సహకరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జ్యోతినగర్ ప్రగతిఅధ్యక్షుడు లయన్ బుర్ర శంకర్ గౌడ్,కార్యదర్శి లయన్ దండపాటి మహేందర్ రెడ్డి,కోశాధికారి లయన్ గూడంటి రాజుసంయుక్తంగా మాట్లాడుతూ, పరిసర ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే క్లబ్ కార్యక్రమాలకు సహకరిస్తున్నలయన్ పసుల ప్రశాంత్ (ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్),లయన్ నాగేశ్ ప్రసాద్ ఎంజెఎఫ్ (రిజియన్%–×ఠ%, జోన్%–××),లయన్ ప్రవీణ్ కోటి (జోన్%–××% చైర్‌పర్సన్)తదితర లయన్స్ ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములు అవుతున్నట్లు తెలిపారు. “సేవే లక్ష్యం” అనే నినాదంతో లయన్స్ క్లబ్ చేపడుతున్న ఈ సేవా కార్యక్రమం ద్వారాఅనేక మంది పేదలు, అవసరమైనవారికి ప్రయోజనం చేకూరుతుందని అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి ఆశాభావం వ్యక్తం చేశారు.

## నూతన సర్పంచులకు శుభాకాంక్షలు..!

- గ్రామాల అభివృద్ధికై కృషి చేయాలి..
- పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబరు 18 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి నియోజకవర్గంలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన పలు గ్రామాల సర్పంచులు గురువారం రోజున గౌరవ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు గారిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తదుపరి నూతనంగా ఎన్నికైన సర్పంచులను, ప్రజా ప్రతినిధులను శాలువాలతో ఘనంగా సత్కరించి గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జాతర ఏర్పాట్ల ప్రతిపాదనలు డిసెంబర్ 22 లోగా సమర్పించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ 18 అక్షరం న్యూస్

సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల ప్రతిపాదనలు డిసెంబర్ 22 లోగా సమర్పించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పంచాయతీ రాజ్ అధికారులు కట్టుదిట్టంగా చేపట్టాలని అన్నారు. గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన పంచాయతీ రోడ్ల మరమ్మత్తులు, క్యూ లైన్ల ఏర్పాటు, ఇతర పనులకు సంబంధించి ప్రతిపాదనలు డిసెంబర్ 22 లోపు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. గోదావరిఖని, గోలివాడ జాతర నిర్వహణ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ సంబంధించి పంచాయతీ అధికారులు, కార్పొరేషన్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు సిబ్బంది నియమించాలని కలెక్టర్ తెలిపారు. విద్యుత్ సరఫరా లో ఎటువంటి కోతల రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జాతర దగ్గర స్టాండ్ బై ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని అన్నారు. జాతర నిర్వహణ విధులలో పాల్గొనే సిబ్బందికి నాణ్యమైన భోజనం త్రాగునీరు ఇతర ఏర్పాట్లు కల్పించాలని దేవదాయ శాఖ అధికారులను కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, కరీంనగర్ దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భోజన్నపేట గ్రామానికి తొలి మహిళా సర్పంచ్ త్రివేణి



పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 18 అక్షరం న్యూస్

అత్యధికంగా ఓటర్లు కలిగి ఉన్న భోజన్నపేట గ్రామపంచాయతీ ఎన్నికల చరిత్రలో తొలిసారి మహిళ అభ్యర్థి బండారి త్రివేణి కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచిగా ఎన్నిక కావడం పట్ల గ్రామ మహిళలు మహిళా సంఘాల నాయకుల తో పాటు పలు సంఘా ల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి, బుధవారం జరిగిన భోజన్నపేట గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏడుగురు మహిళా అభ్యర్థులు పోటీ పడగా విద్యావంతులైన బండారి త్రివేణి గెలుపొందింది, భోజన్నపేట గ్రామపంచాయతీ ఆవిర్భావాము నుండి జనరల్, బిసి జనరల్, ఎస్సీ జనరల్ కేటాయించగా అప్పటినుండి గ్రామానికి చెందిన అన్ని వర్గాలు పురుషులు పలు దపాలుగా సర్పంచ్ పదవిని దక్కించుకొన్నారు, ఈసారి 2025 లో జరిగిన ఎన్నికల్లో భోజన్నపేట గ్రామపంచాయతీ ఎస్సీ మహిళకు కేటాయించడంతో తొలిసారిగా మహిళా అభ్యర్థికి అవకాశం రావడంతో ఏడుగురు మహిళా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసి పోటాపోటీగా నిర్వహించిన ప్రచారంలో బండారి త్రివేణి విజయం సాధించింది, విద్యావంతురాలైన బండారు త్రివేణి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తుందని స్థానిక ప్రజలు ఆశిస్తున్నాను, బండారు త్రివేణి తో పాటు వార్డు మెంబర్లకు గ్రామ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు,

## డా. దుర్గం నగేష్‌కు సమతా ఫౌండేషన్ సభ్యుల ఘన సన్మానం



జ్యోతి నగర్ ఎన్టి పి సి, డిసెంబర్ 18: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుంచి ‘డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీసెస్’ గౌరవ డాక్టరేట్‌ను పొందిన సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ డా. దుర్గం నగేష్‌ను సమతా ఫౌండేషన్ సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దుర్గం విశ్వనాథ్, చందనగిరి ప్రమీల మాట్లాడుతూసమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి డా. నగేష్ నిరంతరం చేస్తున్న సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. మానసిక వికలాంగులకు మెరుగైన వైద్యం, పేదలకు విద్య, వైద్యం, హక్కుల సాధన రంగాల్లో ఆయన చేస్తున్న కృషికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం సమత ఫౌండేషన్ సభ్యులకు గర్వకారణమని పేర్కొన్నారు. సన్మానం స్వీకరించిన డా. దుర్గం నగేష్ మాట్లాడుతూఈ గౌరవం తనపై బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. భవిష్యత్తులో సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవలను మరింత విస్తృతంగా కొనసాగిస్తూ పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గం వెంకట నరసయ్య, రాపెల్లి క్రాంతి కుమార్, జిమ్మిడి అశోక్, చీమల ఆనంద్, దూట రాజు, జిమ్మిడి శాంతికుమార్, గన్న మహేష్ బెక్కం నిఖిల్, హరక్షిత తదితరులు పాల్గొన్నారు.

## రాఘవపూర్ సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే దాసరి



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 18 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామానికి నూతనంగా ఎన్నికైన టిఆర్ఎస్ గ్రామ సర్పంచ్ తాడిచెట్టు చామంతి శ్రీకాంత్ గారిని లిమాజీ శాసనసభ్యులు దాసరిలి లిమనోహర్ రెడ్డి గారులి ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లిదాసరి మనోహర్‌లి లిరెడ్డి గారులి మాట్లాడుతూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామ అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేయాలని సూచించారు. రాఘవపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంలో %దీ=బా% నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, విలేజ్ ప్రెసిడెంట్ కొమురయ్య, కుమారస్వామి, రామస్వామి, టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## బిజెపి సర్పంచ్‌లుగా గెలుపొందిన అభ్యర్థులకు ఘన సన్మానం



పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 18 అక్షరం న్యూస్

బిజెపి బలపరిచిన అభ్యర్థులు నిమ్మనపల్లి సర్పంచ్ గా వేల్పుల రమేష్ బొంపల్లి సర్పంచ్ గా దాడి మౌనిక సంతోష్ విజయం సాధించిన సందర్భంగా బిజెపి నాయకులు వారికి సన్మానం చేయడం జరిగింది బిజెపి నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ టిఆర్ఎస్ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా గాని అధర్మం వైపు వెళ్లకుండా ధర్మం వైపు నిలబడి బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించినందుకు ఆయా గ్రామాల ప్రజలకు శ్రేయోభిలాషులకు మిత్రులకు గెలుపుకోసం కష్ట పడ్డ ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి, మున్సిపల్, ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేసిన గాని అధిక సంఖ్యలో సీట్లు కైవసం చేసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో సోమారపు లావణ్య పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్, సీనియర్ నాయకులు తంగడ రాజేశ్వర రావు, పోల్సాని సంపత్ రావు, రామన్న, మేకల శ్రీనివాస్, వొళ్లే తిరుపతి, ఎర్రోళ్ల శ్రీకాంత్, గుడ్ల సతీష్, బోలావేన సురేందర్, ముంజ రాజేంద్రప్రసాద్, గాదసి సతీష్, సిలారపు మహేష్, ఆనందరావు, నవీన్, సతీష్, కుక్క అంజి, అనాసి వంశీ, అనుదీప్,తదితరులు, పాల్గొన్నారు

## బీసీల ఐక్యతే రాజ్యాధికారానికి మార్గం

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్



పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 18 అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో జరిగిన స్థానిక పంచాయతీ ఎన్నికల్లో బీసీలు తమ సత్తాను బలంగా చాటారని, అనేక గ్రామాల్లో సర్పంచులుగా గెలుపొంది ఘన విజయాన్ని సొంతం చేసుకున్నారని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్ తెలిపారు. స్థానిక ఎన్నికల్లో బీసీలు చూపిన ఈ స్ఫూర్తిని, ఐక్యతను రాజకీయ అధికార సాధన వైపు మళ్లించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు సామాజిక న్యాయం సక్రమంగా జరగాలంటే, 42 శాతం రిజర్వేషన్లు తప్పనిసరని, హైకోర్టు, సుప్రీంకోర్టు పరిమితుల కారణంగా ప్రస్తుతం తగ్గిన రిజర్వేషన్లను పునరుద్ధరించేందుకు బీసీలంతా పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ఒకే తాటిపైకి రావాలని, బీసీ హక్కుల సాధన కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఏకకాలంలో గట్టి ఒత్తిడి పెంచేలా ఐక్యమత్యంతో పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు.?? స్థానిక సంస్థల్లో సత్తా చాటినట్లే, రాబోయే అన్ని ఎన్నికల్లోనూ బీసీలు రాజకీయంగా మరింత చైతన్యమై రాణించాలని ఆయన కోరారు. తమ హక్కులను, రాజ్యాధికారాన్ని సాధించుకునే వరకు నిర్విరామంగా పోరాటం చేయాలని, అప్పుడే బీసీల ఆకాంక్షలు నెరవేరుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన బీసీలకు కందుల సదాశివ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

### రామగుండం 21,22 డివిజన్లో పలు కుటుంబాలకు

# ఆర్థిక సాయం అందించిన బి ఆర్ ఎస్ నేత హరీష్ రెడ్డి

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన పొన్నం రాజయ్య అల్లుడు పక్షవాతంతో బాధపడుతున్నడు, ఇటీవల అదే గ్రామానికి చెందిన అంబటి శంకర్ రెడ్డి అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నడు విషయం తెలుసుకొన్న బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,వ్యాల్ల హరీష్ రెడ్డి గ్రామానికి వచ్చి బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు అదేవిధంగా ఒక్కో కుటుంబానికి 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి చేతుల మీదుగా అందించారు, ఈ సందర్భంగా గ్రామ ప్రజలు





మాట్లాడుతూ సమస్యను తెలిపిన వెంటనే స్పందించి వారే ప్రత్యక్షంగా వచ్చి వారి చేతుల మీదుగా ఆర్థిక సాయం బాధిత కుటుంబాలకు అందించిన వ్యాల్ల హరీష్ రెడ్డి కి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, 14 వ డివిజన్ (ఓల్డ్ ) ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ స్వామి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రామస్వామి,బోట్ల పోషం, బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగ అధికారప్రతినిధి బూరుగు వంశీ కృష్ణ, సిగిరి రాము, కొండ సురేష్, పోయిల రవి, రాజు,తదితరులు పాల్గొన్నారు.

---

### ప్రజలు పోలీసులు న్యాయస్థానాలు

# కలిసికట్టుగా పనిచేస్తే సాధారణ సమస్యలు పరిష్కారం

- రాజీ మార్గంలో వివాదాల పరిష్కారం -%రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఈ నెల 21వ తేదీ ఆదివారం నిర్వహించబడనున్న లిజాతీయ మెగా లోక్ అదాలత్‌లి ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ,లోక్ అదాలత్ ద్వారా వివాదాలు శాంతియుతంగా, రాజీ మార్గంలో పరిష్కారమవుతాయన్నారు. రాజీకి అనువైన క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన, కుటుంబపరమైన మరియు వైవాహిక కేసులు, బ్యాంకు బకాయిల వసూలు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్‌లి వంటి కేసుల్లో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా చర్చించుకుని రాజీకి రావచ్చు. "రాజీయే రాజమార్గం"లి చిన్న చిన్న తగాదాల కారణంగా కోర్టు చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా



చేయవద్దు. జుడీషియల్ శాఖ అందించిన ఈ అవకాశం ద్వారా ఇరుపక్షాలు శాంతియుత పరిష్కారం పొందాలి" అని కమిషనర్ సూచించారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు మరియు పోలీస్ సిబ్బందికి సరైన మార్గదర్శకాలు ఇచ్చి, రాజీ పడదగిన కేసులను గుర్తించాలి. ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీ సాధించే ప్రయత్నాలు చేయాలని కమిషనర్ సూచించారు. తమ కేసుల్లో రాజీ కావాలని కోరుకునే వ్యక్తులు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ ద్వారా వివాదాలు త్వరితగతిన పరిష్కారమై బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు.

**లోక్ అదాలత్ గురించి ప్రజలకు సూచనలు:**

– ఇరుపక్షాల సమ్మతితో మాత్రమే రాజీ సాధ్యం.

– లోక్ అదాలత్‌లో జరిగిన రాజీ లిచట్టపరంగా తుది తీర్పులి గా పరిగణించబడుతుంది.

– ప్రతి కేసులో న్యాయమూర్తులు, న్యాయవాదులు, సోషల్ వర్కర్స్ సమన్వయంతో పరిష్కారం జరుగుతుంది. "ప్రజలు, పోలీస్‌లు, న్యాయస్థానాలు కలిసికట్టుగా పనిచేస్తే, చిన్న వివాదాలు కూడా పెద్ద సమస్యలుగా మారకుండా ముందే పరిష్కరించవచ్చు," అని సీపీ అంబర్ కిషోర్ ఝూ అన్నారు.

---

# 85 వేల 541 స్థాపిత సామర్థ్యానికి చేరుకున్న ఎన్టిపిసి లిమిటెడ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి లిమిటెడ్ స్థాపిత సామర్థ్యాన్ని పెంచుకోవడానికి శరవేగంగా ముందుకు పోతుంది. ఒకప్పుడు థర్మల్ విద్యుత్ ప్లాంట్ల తమ యూనిట్లను కమర్షియల్ ఆపరేషన్ డిక్లేర్ చేయడంతో పెరిగే సంస్థ సామర్థ్యం ప్రస్తుతం సాంప్రదాయ ఇందల వనరులైన సోలార్, వాయు జల విద్యుత్ ప్లాంట్ల ద్వారా సమకూర్తోంది.గుజరాత్ మరియు రాజస్థాన్ రాష్ట్రాల్లో తన అనుబంధ సంస్థల ద్వారా అమలవుతున్న ప్రాజెక్టులలో 359.58 మెగావాట్ల సౌర విద్యుత్ సామర్థ్యానికి వాణిజ్య కార్యకలాపాల ప్రారంభాన్ని (సి.ఓ.డి) ఎన్ టి పి స సంస్థ ప్రకటించింది. దీనితో ఎన్‌టిపిసి గ్రూప్ యొక్క మొత్తం వాణిజ్య విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 85.5 గిగావాట్లకు పైగా చేరుకుంది.కొత్తగా ప్రకటించిన ప్లాంట్లలో, గుజరాత్ రాష్ట్రంలోని ఖావ్డా-ఐ సౌర విద్యుత్ ఫోటోవోల్టాయిక్ ప్రాజెక్ట్ (మొత్తం 1,255 మెగావాట్లు) నుంచి 243.66 మెగావాట్ల సామర్థ్యం వాణిజ్య కార్యకలాపాల్లోకి వచ్చింది. అలాగే గుజరాత్‌లోని ఎన్‌టిపిసి రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ ద్వారా అమలవుతున్న 450 మెగావాట్ల హైబ్రిడ్ ట్రాంచ్%-%ఐదు ప్రాజెక్ట్ కింద ఖావ్డా సౌర విద్యుత్ ప్రాజెక్ట్ నుంచి 37.925 మెగావాట్ల సామర్థ్యం వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించింది.అదనంగా, రాజస్థాన్ రాష్ట్రంలోని నోఖ్ సౌర విద్యుత్ ఫోటోవోల్టాయిక్ ప్రాజెక్ట్ లో మిగిలి ఉన్న చివరి 78 మెగావాట్ల సామర్థ్యాన్ని కూడా సంస్థ వాణిజ్య కార్యకలాపాల్లోకి తీసుకువచ్చింది.

దీంతో ఎన్‌టిపిసి గ్రూప్ యొక్క మొత్తం స్థాపిత మరియు వాణిజ్య విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 85,541 మెగావాట్లకు చేరుకుంది. ప్రస్తుతం సంస్థ వద్ద 30.90 గిగావాట్ల అదనపు విద్యుత్ సామర్థ్యం నిర్మాణ దశలో ఉండగా, అందులో 13.3 గిగావాట్లు పునరుత్పాదక ఇంధన సామర్థ్యమే కావడం గమనార్హం.2032 నాటికి 60 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించడమే లక్ష్యంగా ఎన్‌టిపిసి పనిచేస్తోందని, ఇది భారతదేశం నిర్దేశించుకున్న నికర సున్నా కార్బన్ ఉద్గారాల లక్ష్యాలను మరింత బలోపేతం చేస్తుందని సంస్థ పేర్కొంది.ఇటీవల ఎన్‌టిపిసి వరుసగా కొత్త సౌర విద్యుత్ ప్లాంట్లకు వాణిజ్య కార్యకలాపాల ప్రారంభాన్ని ప్రకటించడంతో, సంస్థ యొక్క మొత్తం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరుగుతూ దేశ విద్యుత్ రంగంలో కీలక పాత్ర పోషిస్తోంది.

---

## ట్రినిటీ డిగ్రీ పీజీ కళాశాలలో ఎన్సీసీ యూనిఫాం, ఉపకరణాల పంపిణీ




పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 18 అక్షరం న్యూస్‌బీ


పెద్దపల్లి లోని ట్రినిటీ డిగ్రీ %ఆ% పీజీ కళాశాలలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్సీసీ) ఆధ్వర్యంలో నూతనంగా చేరిన క్యాడెట్లకు యూనిఫాం మరియు అవసరమైన ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి భావాలను పెంపొందించే దిశగా ప్రత్యేకంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రినిటీ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు శ్రీ దాసరి మనోహర్ రెడ్డి గారు హాజరై, నూతన ఎన్సీసీ క్యాడెట్లకు యూనిఫాం మరియు ఉపకరణాలను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్సీసీ విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అలాగే భారత సైన్యంలో లభించే వివిధ ఉద్యోగ అవకాశాలు, ఎన్సీసీ సర్టిఫికెట్ల ద్వారా కలిగే ప్రయోజనాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. దేశ సేవే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎం. నీతా రెడ్డి ,వైస్ ప్రిన్సిపాల్ శ్రీ ఎం.రామ్‌చందర్ ,ఎన్సీసీ ఇన్‌స్ట్రక్టర్ శ్రీ వి. సతీష్ ,కళాశాల అధ్యాపకులు, ఎన్సీసీ క్యాడెట్లు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గోపాలనర్సింగం కుటుంబాన్ని పరామర్శించిన గ్రంథాలయ చైర్మన్ రాంబాబు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) డిసెంబర్ 18: మండలంలోని ఖిలాషాపూర్ గ్రామంలో గోపాల నర్సింగం అనే రైతు విద్యుత్ షాక్ తో మ ృతి చెందగా గురువారం జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ఈసందరరేగామ ృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చీమల కుమార్, జీడికంటి రాజు కుమార్, మండల యూత్ అధ్యక్షులు మంగురామ క ృష?,గడ్డం అంజయ్య, అల్లిబిల్లి క ృష? ఆలేటి రాములు, బండమేది కుమార్ ,రంగు సంతోష్ కుమార్, ముప్పిడి మధు,నక్క నర్సింగం,ఏడెల్లి కార్తీక్ గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఖిలాషాపురంలో విద్యుదాఘాతంతో రైతు మృతి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)డిసెంబరు 18: విద్యుదాఘాతంతో రైతు మ ృతి చెందిన సంఘటన మండలంలోని ఖిలాషాపూర్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గోపాల నర్సింగం (69) అనే రైతు బుధవారం రాత్రి గ్రామ శివారు పటేల్ చెరువు సమీపంలో తనకున్న వ్యవసాయ పొలం వద్ద ఉన్న బోరు మోటారు కరెంటు వైరును సరిచేసున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మ ృతి చెందాడు. అర్ధరాత్రి దాటిన గోపాల నర్సింగం ఇంటికి రాక పోవడంతో ఆందోళనకు గురైన మ ృతుడి కుటుంబ సభ్యులు ఇరుగు పొరుగు వారైన నాసగోని రాజు, గాదె నర్సింగరావు, శ్రీధర్ కు వ్యవసాయ బోరు వద్దకు వెళ్లిన నర్సింగం ఇప్పటి వరకు ఇంటికి తిరిగి రాలేదని రోదిస్తూ తెలిపారు. దీంతో వారు వ్యవసాయ బోరు వద్దకు వెళ్లి చూడగా, అప్పటికే విద్యుదాఘాతానికి గురై మ ృతి చెందిన నర్సింగం కనిపించాడు. బోరు మోటారుకు సంబంధించిన కరెంటు వైరును సరి చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కరెంటు షాక్ కు గురై మ ృతి చెందినట్లు గుర్తించి మ ృతుని కుటుంబ సభ్యులకు జరిగిన విషయాన్ని తెలిపారు. గోపాల నర్సింగం మ ృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మ ృతుడికి భార్య సుగుణ, కుమారుడు ప్రదీప్ కుమార్ ఉన్నారు. మ ృతుని కుమారుడు గోపాల ప్రదీప్ కుమార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ డి.నరేష్ తెలిపారు.

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ దేగల మరియమ్మ...



ఖమ్మం/స్టాప్ రిపోర్టర్ డిసెంబర్ వైరా వైరా (అక్షరం న్యూస్)

స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో పెద్ద మునగాల గ్రామ సర్పంచిగా ఎన్నికైన దేగల మరియమ్మ వెంకటేశ్వర్లు గురువారం వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందఠరేగా ఎమ్మెల్యే సర్పంచి దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీను, వెంకన్న, సోల శ్రీను,పిట్టల వెంకటేష్, చాపలమడగు వెంకన్న, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ గౌడ సంఘం ఆధ్వర్యంలో తల్లాడ సర్పంచ్ పెరిక. నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) ఘన సన్మానం ..



ఖమ్మం /స్టాప్ రిపోర్టర్ తల్లాడ/డిసెంబర్ 18 (అక్షరం న్యూస్)

తల్లాడ మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ గా గెలిచిన పెరిక. నాగేశ్వర రావు (చిన్నబ్బాయి) నీ ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన గౌడ సంఘం నాయకులు, ఈ కార్యక్రమం లో మొక్క బసవయ్య, బొడ్డు. రామ లక్ష్మణ్, గుండ్ల.వెంకటి,మొక్క.క ృషా?ర్జు న్, బొడ్డు. వేంకటేశ్వర రావు, మల్లయ్య, మొక్క.తిరుపతి రావు, సైదులు, మొక్క. శ్రీను, రామక ృష?, తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు సన్మానించిన దగ్గుల శ్రీనివాస రెడ్డి ..



ఖమ్మం స్టాప్ రిపోర్టర్త/ల్లాడ/డిసెంబర్ 18( అక్షరం న్యూస్)

తల్లాడ మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ పెరిక.నాగేశ్వర రావు (చిన్నబ్బాయి) ని దగ్గుల కుటుంబ సమేతముగా ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ విడిసి చైర్మన్ దగ్గుల శ్రీనివాస రెడ్డి. ఈ సందఠరేగా దగ్గుల. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయితీ సర్పంచ్ గా 777 ఓట్లు మెజారిటీ రావడం చాలా ఆనందంగా ఉంది అని, గెలుపుకి సహకరించిన నాయకులూ తెలుగుదేశం పార్టీ, బి ఆర్ యస్ పార్టీ నాయకులకి,కార్యకర్తలకు అభిమానులకి, కష్ట పడిన ప్రతి ఒక్క కార్యకర్త కు అందరికీ క ృజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ గా గెలిచిన చిన్నబ్బాయి అందుబాటులో ఉంటూ గ్రామ పంచాయితీ అభివ ృద్ధి కి క ృషి చేయాలని మనస్పూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.



## గ్రామాల అభివ ృద్ధి ధ్యేయంగా సర్పంచులు పనిచేయాలి..

- రాష్ట్ర నాయకులు ఐలూరి బాపురెడ్డి
- గ్రామ సర్పంచ్లు ఎక్కిరాల శేషమ్మ,
- దేవరపల్లి శ్రీనివాసులను సన్మానించిన...బాపురెడ్డి...
- పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు
- పగడాల లచ్చిరెడ్డి

ఖమ్మం/స్టాప్ రిపోర్టర్ తల్లాడ/ డిసెంబర్ 18 (అక్షరం న్యూస్)

స్థానిక ఎన్నికల్లో సర్పంచి అభ్యర్థులుగా గెలిచిన సందఠరేగా తల్లాడ మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర నాయకులు ఐలూరి బాపు రెడ్డి ని రంగం బంజర గ్రామ సర్పంచిగా ఏకంగ్రీవంగా ఎన్నికైన దేవరపల్లి శ్రీనివాసరావు ఉపసర్పంచ్ కుర్మవల్లి గ్రామ సర్పంచ్ ఎక్కిరాల శేషమ్మ ల ను మర్యాదపూర్వకంగా కలిసిన వారినిఆయన ఆధ్వర్యంలో కుర్నవల్లి నాయకులు ఐలూరి బాపురెడ్డి శాలువా కప్పి ఘనంగా













సత్కరించారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న పలు సమస్యలపై తక్షణమే చర్యలు చేపట్టి గ్రామ అభివ ృద్ధికి తోడ్పడాలని గ్రామ సర్పంచులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల లచ్చిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు వెంకట కోటారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటాచారి, ప్రదీప్ రెడ్డి, ఎక్కిరాల బుచ్చాలు, లచ్చిరెడ్డి, ఎక్కిరాల శీను, గుర్రాల లక్ష్మారెడ్డి, దశ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## చలికాలంలోనే గుండె జబ్బులు అధికం.....





- **డాక్టర్ పేర్ల హర్ష తేజ కార్డియాలజిస్ట్.**

ఖమ్మం/స్టాప్ రిపోర్టర్ డిసెంబర్ 18 (అక్షరం న్యూస్)

ఖమ్మం సిటీ లోని స్తంభాద్రి హాస్పిటల్ లో గురువారం విశ్రాంత పోలీసు అధికారులకు

ఆ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాక ృష?మూర్తి, రుద్ర వెంకటనారాయణల ఆధ్వర్యంలో గుండె సంబంధిత ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరములో ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజ ఉచిత పరీక్షలు నిర్వహించి వైద్యం అభినందించారు.ఈ సందఠరేగా డాక్టర్ పేర్ల హర్ష తేజ ఉచిత వైద్య శిబిరంలో మాట్లాడుతూ చలికాలంలో రక్తనాళాలు సంకోచించడం, రక్తపోటు పెరగడం, రక్తం గడ్డకట్టే ప్రమాదం వంటివి ఉంటాయి కాబట్టి వెచ్చగా ఉండటం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, ఒత్తిడి తగ్గించుకోవడం, ఎప్పటికప్పుడు వైద్యుల సలహాలను తీసుకోవాలని చలిగా ఉందని నీరు త్రాగకుండా ఉండొద్దని గోరువెచ్చని నీరు త్రాగాలని, విటమిన్ డి ఉండేలా చూసుకోవటం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా చలికాలంలో గుండె సంబంధిత సమస్యలతో ప్రమాదాలు తగ్గించుకోవచ్చని సూచించినారు. ఇటీవల జపాన్ దేశం వెళ్లి వారం రోజులపాటు గుండె సంబంధిత వ్యాధులపై అత్యాధునిక ప్రక్రియలపై శిక్షణ పొంది వచ్చిన సందఠరేగా డాక్టర్ పేర్ల హర్ష తేజను విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం గౌరవాధ్యక్షులు ఎస్ వి ప్రతాపరెడ్డి, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాక ృష?మూర్తి రుద్ర వెంకటనారాయణ మరియు విశ్రాంత ఎస్సైలు బూరెల రామారావు, వై సంజీవరెడ్డి, శీలం పిచ్చిరెడ్డి, డి వెంకటేశ్వర్లు, మౌలా బేగ్, రాజమౌళి మరియు వారి కుటుంబ సభ్యులు డాక్టర్ సేవలను కొనియాడి గౌరవ సూచకంగా పుష్ప గుచ్చం అందించి శాలువా కప్పి క ృతజ్ఞతలు తెలియజేశారు.



## గ్రామాల్లో ప్రజలకు మెరుగైన పాలన అందించాలి..

- **కాంగ్రెస్ పార్టీ నూతన ప్రజా ప్రతినిధులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచన..**

ఖమ్మం/స్టాప్ రిపోర్టర్ డిసెంబర్ 18 ( అక్షరం న్యూస్)

కూసుమంచి : తెలంగాణ రెవెన్యూ, గ ృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి గెలిచిన ప్రజా ప్రతినిధులను బుధవారం కలిశారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ... గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన పాలన. అందించడమే





ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్లకు శాలువ కప్పి, స్వీట్లు తినిపించి మంత్రి అభినందనలు తెలిపారు. అలాగే ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులను కూడా అభినందిస్తూ... గ్రామాల అభివ ృద్ధికి సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పారదర్శకంగా, బాధ్యతతో వ్యవహరించాలని కోరారు.ఎన్నికల్లో ఓటమి పాలైన అభ్యర్థులను కూడా కలిసి ఆయన మాట్లాడారు. అధైర్యపడొద్దని, పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేస్తూనే ఉండాలని హితవు పలికారు. అందరూ కలిసికట్టుగా ముందుకు సాగితే కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ధైర్యం చెప్పారు.

## జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి..

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 18 / అక్షరం లీగల్ న్యూస్ –:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని అన్ని కోర్ట్ లలో డిసెంబర్ 21న (ఆదివారం) తారీకున జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలనీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. కక్షిదారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం వలన సమయం, డబ్బు అదా అవుతుందని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కొరకై ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున అత్యధిక కేసులను పరిష్కరించడం కొరకు పోలీసు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.

1.యాక్సిడెంట్ కేసులు 2.సివిల్ కేసులు 3.చీటింగ్ కేసులు 4.చిట్ ఫన్డ్ కేసులు 5.భూతగాదాలు కు సంబంధించిన కేసులు 6.వివాహ బంధానికి సంబంధించిన కేసులు 7.చిన్నచిన్న దొంగతనం కేసులు 8.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 9. కుటుంబ తగాదాలు 10. బ్యాంకు లావాదేవీల కేసులు11. టెలిఫోన్ బకాయిల కేసులు

12. కొట్టుకున్న కేసులు 13. సైబర్ క్రైమ్ కేసులు 14. చెక్ బౌన్స్ కేసులు

ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## లక్ష్మీదేవి పల్లి మండలం దుదియా తండా గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గా ఎన్నికైన ఏరియా వర్క్ షాప్ ఫిట్టర్ కు సన్మానం చేసిన వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్!.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 18 /అక్షరం న్యూస్ –

లిది. 18/12/2025 గురువారం రోజున ఏరియా వర్క్ షాప్ నందు ఫీట్టర్ గా విధులు నిర్వహిస్తున్న గుగ్లోతూ నరేష్, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికలలొ కాంగ్రెస్ పార్టీ నుండి లక్ష్మీదేవి పల్లి మండలం దూదియా తండా గ్రామ పంచాయతీ లొ పోటీ చేసి విజయం సాధించారు. వారికి ఉప సర్పంచ్ పదవి దక్కిన సందర్భంగా ఏరియా వర్క్ షాప్ లో ఐఎన్టీయూసీ ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాషా ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలొ ముఖ్యఅతిథిగా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని, నరేష్ కు శాలువా తో సన్మానం చేయడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ ఏదైతే ప్రజలు ఓటు వేసి గెలిపించారో అదే బాధ్యత తో ప్రజలకు అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరికి సహకారాలు అందించాలని కోరుతూ ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు, ఉప సర్పంచ్ పదవి చేజిక్కించుకున్న నరేష్ ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ కు ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, ఎస్డి యాకుబుద్దీన్, సముద్రాల శ్రీనివాస్, కొప్పుల కుమార్, జీవీఎల్ శ్రీనివాస్, బాబుదిన్, వెంకటస్వామి, వెంకట్, శ్రీహరి, ముజాహిద్, రాజయ్య, అంకుష్ మల్లికార్జున్, కిరణ్ కుమార్, అ్గర్, దుర్గాప్రసాద్, ఎల్లయ్య గుమ్మడి వీరన్న, ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్,నాయకులు కార్యకర్తలు, అప్రెంటిసులు మిత్రులు,శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఇద్దరు ఆటగాళ్ళు అద్భుతమైన ప్రదర్శన




ఐపీఎల్ 2026 వేలంలో అనేక మంది దిగ్గజ ఆటగాళ్లను కొనుగోలు చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఢిల్లీలో డీసీ స్కూల్ కప్‌ను నిర్వహిస్తుంది. ఈ టోర్నమెంట్‌లో ఇద్దరు ఆటగాళ్ళు అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. ది ఇండియన్ స్కూల్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో బరాఖంబా స్కూల్ ఆఫ్ ఢిల్లీ జట్టు 394 పరుగులు చేసింది. బరాఖంబా స్కూల్‌కు చెందిన ఓపెనర్ తన్మయ్ చౌదరి కేవలం 74 బంతుల్లో 228 పరుగులు చేశాడు. ఈ ఆటగాడి స్ట్రైక్ రేట్ 308.1గా నిలిచింది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే తన్మయ్ చౌదరి తన 74 బంతుల ఇన్నింగ్స్‌లో 43 బంతుల్లో ఫోర్లు, సిక్సర్లు కొట్టాడు. తన్మయ్ తన ఇన్నింగ్స్‌లో 20 సిక్సర్లు బాదాడు. తన్మయ్ మాత్రమే కాదు, బరాఖంబా స్కూల్ కెప్టెన్ వరుణ్ శర్మ కూడా తన బ్యాట్‌తో విధ్వంసం సృష్టించాడు. ఈ ఆటగాడు 28 బంతుల్లో 112 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతను తన ఇన్నింగ్స్‌లో 13 సిక్సర్లు, 6 ఫోర్లు బాదాడు. ఈ ఆటగాడి స్ట్రైక్ రేట్ 400గా నిలిచింది. ఢిల్లీ క్యాపిటల్స్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో వరుణ్, తన్మయ్ ఇన్నింగ్స్ వీడియోను షేర్ చేసింది. వరుణ్, తన్మయ్ ది ఇండియన్ స్కూల్ బౌలర్లను చిత్తు చేశారు. అయం మండల్ ఒక ఓవర్‌లో 42 పరుగులు ఇచ్చాడు. రుహాన్ బిష్ట్ 3 ఓవర్లలో 70 పరుగులు ఇచ్చాడు. ఉత్కర్ష్ 3 ఓవర్లలో 66 పరుగులు ఇచ్చాడు. అర్జున్ తారా 4 ఓవర్లలో 75 పరుగులు ఇచ్చాడు. బారాఖంబా ర్సెస్ ది ఇండియన్ స్కూల్ తలపడ్డాయి. తన్మయ్ విధ్వంసానికి తోడు, కెప్టెన్ వరుణ్ శర్మ కూడా 28 బంతుల్లోనే 112 పరుగులు (13 సిక్సర్లు, 6 ఫోర్లు) చేయడంతో బారాఖంబా స్కూల్ నిర్ణీత 20 ఓవర్లలో 394 పరుగుల భారీ స్కోరు సాధించింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన 'ది ఇండియన్ స్కూల్' జట్టు కేవలం 27 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టులో ఆరుగురు బ్యాటర్లు సున్నాకే వెనుదిరిగారు. దీంతో బారాఖంబా స్కూల్ 367 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ అద్భుతమైన ఇన్నింగ్స్‌కు సంబంధించిన వీడియోను ఐపీఎల్ ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసింది. ఒక యువ ఆటగాడు టీ20ల్లో ఈ స్థాయిలో రాణించడంపై క్రికెట్ వర్గాల్లో ప్రశంసలు కురుస్తున్నాయి.

# పండిట్ రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లాహ్ ఖాన్‌ల స్నేహం నేటికి చిరస్మణీయం

- వారిని కలిపింది ఒకే లక్ష్యం భారతదేశానికి స్వేచ్ఛ
- దేశం ముందు మతం కాదు, మానవత్వం ముందు విభేదాలు కాదు
- మహత్తర లక్ష్యాన్ని సాధించేందుకు ఏర్పడిన మిత్రత్వమే పండిట్ రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లాహ్ ఖాన్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ డిసెంబర్ 18 /అక్షరం న్యూస్:

భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో మతభేదాలను దాటి దేశభక్తితో ఏకమై సాగిన మిత్రత్వాలకు పండిట్ రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లాహ్ ఖాన్ ల స్నేహం చిరస్మరణీయమైనది. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా ప్రాణత్యాగానికైనా సిద్ధపడిన ఈ ఇద్దరు విప్లవకారుల బంధయదేశ ఐక్యతకు, సామరస్యానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచింది.

"బిస్మిల్‌ను డిసెంబర్ 19, 1927న గోరఖ్‌పూర్ జైలులో, అష్ఫాకుల్లా ఖాన్‌ను ఫైజాబాద్ జైలులో, ఠాకూర్ రోషన్ సింగ్‌ను నైని (అలహాబాద్) జైలులో ఉరితీశారు. లాహిరిని రెండు రోజుల ముందు, డిసెంబర్ 17, 1927న గోండా జైలులో ఉరితీశారు."

### ఒకరు హిందువు, మరొకరు ముస్లిం

ఉత్తర భారతంలో విప్లవ ఉద్యమాలు ఉద్ధృతంగా సాగుతున్న కాలంలో బిస్మిల్, అష్ఫాఖుల్లాహ్ ఖాన్ ల పరిచయం ఏర్పడింది. ఒకరు హిందువు, మరొకరు ముస్లిం అయినప్పటికీ…వారిని కలిపింది ఒకే లక్ష్యం భారతదేశానికి స్వేచ్ఛ. మతం వారి మధ్య ఎప్పుడూ గోడలా నిలబడలేదు. దేశభక్తి వారిని అన్నదమ్ముల్లా కలిపింది. ఆలోచనల్లో సమానత్వం, కార్యాచరణలో ధైర్యం ఈ లక్షణాలే వారి స్నేహానికి బలమైన పునాదిగా నిలిచాయి. హిందుస్తాన్ రిపబ్లికన్ అసోసియేషన్ లో భాగంగా ఇద్దరూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా విప్లవ కార్యాచరణ చేపట్టారు. ఉద్యమానికి అవసరమైన వనరులు సమకూర్చడం, యువతలో స్వాతంత్ర్య భావాన్ని రగిలించడం వంటి పనుల్లో వారు కలిసి పనిచేశారు. కకోరి రైలు సంఘటన అనంతరం బ్రిటిష్ ప్రభుత్వం విప్లవకారులపై కఠిన చర్యలు తీసుకున్నా, బిస్మిల్ , అష్ఫాఖుల్లాహ్ ఖాన్ ల ధైర్యం, పరస్పర విశ్వాసం ఏమాత్రం తగ్గలేదు.

### కష్టకాలంలోనూ ఒకరికొకరు అండగా నిలిచిన ఈ స్నేహం

కష్టకాలంలోనూ ఒకరికొకరు అండగా నిలిచిన ఈ స్నేహం…త్యాగానికి పరాకాష్ఠగా మారింది. జైలు జీవితం, శిక్షల భయం ఏదీ వారి సంకల్పాన్ని కదిలించలేకపోయింది. అష్ఫాఖుల్లా ఖాన్ తన ఆప్తమిత్రుడు, 'హిందూస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్' నాయకుడు రాంప్రసాద్ బిస్మిల్‌ను ఉరిశిక్ష నుండి తప్పించ బూనుకున్నాడు. న్యాయవాదులతో సంప్రదించాడు. మిత్రుడితో మాట్లాడాడు. చివరకు నేరాన్ని మొత్తంగా తాను స్వీకరిస్తే బిస్మిల్‌ను కాపాడవచ్చని అభిప్రాయానికి వచ్చాడు. మాతృభూమి విముక్తి కోసం పోరాడుతున్న విప్లవకారులు ప్రాణాలు కాపాడుకోవడం కోసం అప్పీలు చేసుకోవడం, క్షమాబిక్ష యాచించడం సరికాదన్నది అష్ఫాఖ్ అభిప్రాయం. ప్రీవీకౌన్సిల్‌కు అప్పీలు చేయడం అష్ఫాక్‌కు ఇష్టం లేకున్నా స్నేహితుడు బిస్మిల్ కోరిక మేరకు సరేనన్నాడు. దేశ స్వాతంత్ర్యమే జీవిత పరమార్థమని నమ్మిన వారు, ఆ లక్ష్యానికై తమ ప్రాణాల్నే అర్పించారు. వారి త్యాగం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి కొత్త ఊపునిచ్చి, తరతరాల యువతకు ప్రేరణగా నిలిచింది.

### వారి త్యాగం నేటికీ దేశభక్తులకు స్ఫూర్తినిస్తుంది.

ఉరిశిక్షకు ముందు, వారిని వేర్వేరు జైళ్ళలో ఉంచినప్పటికీ, వారు ఒకరినొకరు గుర్తుచేసుకుంటూ "సఫరోషి కి తమన్నా" వంటి దేశభక్తి గీతాలను పాడుకునేవారని చెబుతారు, ఇది వారి ధైర్యానికి నిదర్శనం. పరస్పర గౌరవం ఉరిశిక్షకు ముందు, అష్ఫాఖుల్లాను బిస్మిల్‌కు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పమని బ్రిటిష్ వారు అడిగితే, అతను నిరాకరించి, బిస్మిల్ తన సోదరుడని చెప్పాడు. వీరిద్దరూ, ఇతర సహచరులతో కలిసి, దేశం కోసం తమ ప్రాణాలను అర్పించారు.వారి త్యాగం నేటికీ దేశభక్తులకు స్ఫూర్తినిస్తుంది. పండిట్ రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లాహ్ ఖాన్ ల మిత్రత్వం మనకు నేర్పే పాఠం ఒక్కటే…దేశం ముందు మతం కాదు, మానవత్వం ముందు విభేదాలు కాదు. ఐక్యత, పరస్పర గౌరవం, సామూహిక లక్ష్యం ఉన్నప్పుడు అసాధ్యమేదీ లేదని వారి జీవితం సాక్ష్యంగా నిలుస్తుంది. నేటి తరానికి కూడా ఈ మిత్రత్వం సామరస్యంతో కూడిన దేశభక్తికి చిరకాల మార్గదర్శకంగా నిలుస్తుంది.

**ఎం.డి.ఫహీం అక్షరం తెలుగు దినపత్రిక**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫర్**

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన...

- వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద ఆందోళన ఉద్రుతంగా.
- కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించిన పోలీసులు.




వరంగల్ జిల్లా / వరంగల్ టౌన్ / డిసెంబర్ 18 / అక్షరం న్యూస్ –:

నేషనల్ హెరాల్డ్ కేసులో భారతీయ జనతా పార్టీ ఉద్దేశపూర్వకంగా ఎఐసిసి నాయకులు సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ పేరు ను చేర్చడంపై బీజేపీ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆందోళన ఉద్రుతంగా మారింది. వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయం ముందు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయుబ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన ఉద్రుతంగా మారింది. కాంగ్రెస్ చేపట్టిన ఆందోళనతో బిజెపి కార్యాలయానికి వెళ్లే దారి కాంగ్రెస్ కార్యకర్తలతో నిండిపోవడంతో అటుగా వచ్చిన బిజెపి నాయకుడు రాణా ప్రతాప్ రెడ్డి వాహనాన్ని అడ్డుకోవడంతో బిజెపి, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. ఇరు వర్గాలను శాంతింప చేసిన పోలీసులు అనంతరం ధర్నా స్థలానికి చేరుకున్న వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య నిసరన స్థలానికి చేరుకోవడంతో కార్యకర్తలు పెద్ద ఎత్తున బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బిజెపి కార్యకర్తపై జరిగిన ఆందోళనను తెలుసుకున్న బిజెపి నాయకులు ఒక్కొక్కరిగా అక్కడికి చేరుకోవడన్నీ గమనించిన పోలీసులు జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయూబ్. ఎమ్మెల్యేలు నాగరాజు రేవూరి ప్రకాష్ రెడ్డి తో పాటు ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య ను కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్టు చేసి గీసుకొండ పోలీస్ స్టేషన్ తరలించారు. బిజెపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే హెరాల్డ్ కేసులో పెట్టిన సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం అన్యాయమని, స్వాతంత్రం పూర్వం నేషనల్ హెరాల్డ్ అనే పత్రికను స్థాపించి దేశ స్వాతంత్రం కోసం పోరాడిన యోధుల గురించి ఆ పత్రికలో ప్రజలకు తెలియజేయడం జరిగిందని. కానీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సోనియాగాంధీ మరియు రాహుల్ గాంధీ పై అక్రమమైన కేసులు పెట్టీ గంటలు తరబడి ఈ. డి ఆఫీస్ లో కూర్చో బెట్టి శూనకాందాం. పొందారు కానీ నిన్న సుప్రీం కోర్ట్ అక్రమంగా పేరు చేర్చారని కొట్టి వేసినారు. ఈ అక్రమ కేసులను పెట్టీనా బి జే పి పార్టీ ని నీలధియాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చెప్పాట్టడం జరిగినది. బి జే పి మున్ముందు ఇలాంటి తప్పుడు కేసులు పెట్టుకోవడం మానాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి హెచ్చరించినారు. అదేవిధంగా నిరసన శాంతియుత వాతావరణం లో తెలపడం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు శాసనసభ్యుల మైన మేము వస్తే కర్రలతో రాళ్లతో బిజెపి కార్యకర్తలు సిద్ధంగా ఉండడం రౌడీయిజానికి నిదర్శనమని వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు తెలపడం జరిగినది. ఇది రాజకీయ పార్టీలలో మంచి పరిణామం కాదని వారు తెలిపినారు. కార్యక్రమంలో పాల్గొన్న మరొక నేత ఎమ్మెల్సీ బసవరాజ్ మాట్లాడుతూ ఈడీల పేరు ఇలా అక్రమ కేసులు పెట్టి ఆనందపడడం మోడీకి తగదని రానున్న రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని జోష్యం చెప్పినారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ రమేష్, కొమరా రెడ్డి , బాబురావు , కార్పొరేటర్ గుండేటి నరేందర్ , కార్పొరేటర్ బసవరాజు శ్రీమాన్ , పిసిసి కార్యదర్శి సౌజన్య , మహిళా అధ్యక్షురాలు నాగపురి నారగోని స్వప్న , కరాట ప్రభాకర్ , జన్ను రవి మరియు వరంగల్ డివిజన్ అధ్యక్షులు జన్ను వివేకు కుసుమ సతీష్ సందీప్ కర్ణాకర్ బొబ్బిలి మరియు సూచన రవీందర్ గోరంట్ల రాజు. మాజీ కార్పొరేటర్ జన్ను రవి , మరియు కాంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రవీణ్ మరియు. హుద్దూస్ , ఆజం , 17వ డివిజన్ అధ్యక్షులు సంఘం. మండలం, గీసుకొండ మండల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినారు అని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ అన్నారు.







Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609